# ప్రజాతపన

prajathapana.com

News that matters




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 130 గురువారం 06 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




## ఎంవీ కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

**న్యూ ఢిల్లీ జూలై 5**

వివేకా హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తన అర్హతపై స్పష్టత ఇవ్వాలని ఏ9 ఎంవీ కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. కేసును పూర్తిగా విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను హైకోర్టుకే వదిలేసింది. దస్తగిరికి క్షమాభిక్ష ప్రసాదించడాన్ని సవాలు చేసేందుకు అర్హత ఉన్న వ్యక్తిగా తనను గుర్తించాలని హైకోర్టులో ఎంవీ కృష్ణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

గతంలో ఏపీ నుంచి తెలంగాణకు కేసును బదిలీ చేస్తూ వివేకా సతీమణి, కుమార్తె సునీతలను నిజమైన బాధితులుగా సుప్రీంకోర్టు గుర్తించింది. ఈ నేపథ్యంలో బాధితులు ఎవరన్నదానిపై సుప్రీంలో స్పష్టత తీసుకోవాలని ఎంవీ కృష్ణారెడ్డికి హైకోర్టు తెలిపింది. హైకోర్టు నిర్ణయంతో ఎంవీ కృష్ణారెడ్డి సుప్రీంను ఆశ్రయించారు. ఎంవీ కృష్ణారెడ్డి పిటిషన్ పై స్పష్టత ఇవ్వకుండా

02

# హస్తినలో బిజీబిజీగా జగన్



**న్యూఢిల్లీ, జూలై 5 :**

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. దాదాపుగా 45 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిగినట్లుగా తెలుస్తోంది. తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీతోనూ జగన్ సమావేశం అయ్యారు. బీజేపీ అగ్రనేతలతో భేటీ కోసం సీఎం జగన్ ఉదయమే అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లారు. ఆయన వెంట ఎంపీలు విజయసాయి రెడ్డి, మిధున్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి.. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ చిదానందరెడ్డి... ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ ఎస్ రావత్‌లు ఉన్నారు. అమిత్ షాతో భేటీ కి మాత్రం సీఎం జగన్ ఒక్కరే వెళ్లారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలతో పాటు అసెంబ్లీకి వెళ్లే విషయంలో వ్యతిరేకంగా ఉన్నట్లుగా వైఎస్ఆర్‌సీపీ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు పూర్తిగా జాతీయ అంశాల ఆధారంగా జరుగుతాయి. అదే సమయంలో రాష్ట్రంలో ఎన్నికలు జరగడం వల్ల సంక్షేమ పథకాల అంశం పక్కకు పోతుందని అనుకుంటున్నారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కూడా క్లిష్టంగానే ఉంది. వచ్చే ఏడాది మార్చి , ఏప్రిల్‌లో పోలింగ్ జరిగితే... ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉండే సూచనలు కనిపిస్తూండటంతో మరింత ఇబ్బందికరం అవుతుందని అందుకే ముందస్తుకు వెళ్లాలని అనుకుంటున్నారు. ఈ అంశంపై కేంద్ర పెద్దల్ని

02

## కేబినెట్ సమావేశానికి దూరంగా కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, జూలై 5 :**



లంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియామకం అయిన కిషన్ రెడ్డి తాజాగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామ చేసినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం 10.00 ౦ఓ గంటలకు కేంద్ర మంత్రిమండలి సమావేశం ప్రారంభమైంది. అయితే కిషన్ రెడ్డి మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ఆయన ఢిల్లీలో ఉన్నప్పటికీ కూడా ఆ సమావేశానికి హాజరుకాలేదు. పరిస్థితులు చూస్తుంటే ఆయన కేంద్ర మంత్రి పదవికి రాజీనామ చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఆయన 2021 నుంచి కేంద్ర పర్యాటకశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే 2019 నుంచి 2021 వరకు హోం వ్యవహారాల సహాయ మంత్రిగా కూడా

02

# యూసీసీపై పార్టీల వైఖరి ఏంటో చెప్పాలి

**విజయవాడ, జూలై 5 :**

యూనిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి)పై సీనియర్ పొలిటీషన్, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు.. ప్రస్తుతం యూనిఫాం సివిల్ కోడ్ గురించి దేశం అంతటా చర్చ జరుగుతోంది.. కానీ, యూనిఫాం సివిల్ కోడ్ ను మొదటగా తీసుకుని వచ్చింది బీజేపీ కాదన్నారు. రాజ్యాంగంలోనే డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ లో యూనిఫాం సివిల్ కోడ్ ఉందని గుర్తుచేశారు. ఇక, వెనుకబడిన వర్గాల్లోనే జనాభా ఎక్కువగా ఉంటుంది.. కానీ, ముస్లింల్లో జనాభా ఎక్కువ అని



ప్రచారం చేస్తున్నారని.. దీని ద్వారా విద్వేషాన్ని పెంచుతున్నారని దుయ్యబట్టారు. 2018లో ప్రధాని నరేంద్ర మోడీ 21వ లా కమిషన్ ను వేశారు.. ఈ కమిషన్ తన నివేదికలో యూనిఫాం సివిల్ కోడ్ ఈ సమయంలో తీసుకుని రావాల్సిన అవసరం లేదని చెప్పిందని గుర్తుచేశారు ఉండవల్లి.. రెండు వారాల కిందట వచ్చిన 22వ లా కమిషన్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. ఇక, నా చిన్నప్పుడు మేనరికం చేసుకోకపోతే తప్పుగా పరిగణించేవారు.. ఆరోగ్య కారణాల వల్ల ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్న ఉండవల్లి.. అయినా కొన్ని చోట్ల మేనరికపు వివాహాలు జరుగుతున్నాయన్నారు. కొన్ని సిక్కు వర్గాల్లో అన్న చనిపోతే మరిది.. వదినను పెళ్ళి చేసుకోవటం సంప్రదాయంగా వస్తోంది.. ముస్లిం సంప్రదాయంలో పెళ్లి అంటే ఒక కాంట్రాక్టు.. హిందూ సంప్రదాయంలో పెళ్లి అంటే

02

## తిరుమలలో మరో చారిత్రాత్మక కట్టడం “పారువేట మండపం” కూల్చివేత



**విస్తరణ, అభివృద్ధి కోసం టిటిడి నిర్ణయం**

**తిరుమల, జూలై 5**

తిరుమలలో మరో చారిత్రాత్మక కట్టడం కూల్చివేస్తూ టీటీడీ అధికారులు చర్యలు చేపట్టారు. తిరుమలనుండి పాపవినాశం మార్గానికి వెళ్లే దారిలో దాదాపు 350 సంవత్సరాల క్రితం రాయల కాలంలో నిర్మితమైన ఈ రాతి మండపం కింది భాగం అలాగే ఉంచి, పై భాగంలో స్వామివారిని కొలువు తీర్చి ఉత్సవ సేవలు

02

# ఆదివాసీల సుదీర్ఘ పోరాటం

**వరంగల్, జూలై 5 :**

ములుగు జిల్లాలోని ఆదివాసీల సుదీర్ఘ పోరాటం ఫలించింది. తెలంగాణ హైకోర్టు వారికి అనుకూలంగా సంచలన తీర్పు వెలువరించింది. ములుగు జిల్లా మండపేట మండలంలోని 23 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతాలేనని తెలిపింది. ఆ గ్రామాలు రాజ్యాంగంలోని ఐదో షెడ్యుల్ కిందకే వస్తాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్త జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేడు తీర్పును వెలువరించారు. దీంతో 75 ఏళ్ల పాటు ఆదివాసీలు చేసిన పోరాటం ఫలించింది. ఇక, ఇందుకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఆదివాసీల తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. వారు ఐదు షెడ్యూల్ పరిధిలోకి రారని ఆదివాసీయేతరులు వాదనలు వినిపించారు. అయితే ఇందుకు



సంబంధించి గతంలో సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. ఆదివాసీయేతరుల అప్పీల్‌ను కొట్టివేసింది.కొండలపై అడవుల మధ్య జీవిస్తున్నారు. కల్మషం లేని మనసు వారిది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్నా ఆదివాసీల జీవన స్థితిగతుల్లో చెప్పుకోదగ్గ మెరుగుదల లేదు.



## భోగాపురం ఎయిర్ పోర్టుకు అల్లూరి పేరు

**విజయవాడ, జూలై 5 :**

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామ రాజు పేరు పెడతామని ప్రకటించారు. అలాగే అమరావతిలో కూడా ఆ మహనీయుడి పేరుతో ఓ స్మృతివనం ఏర్పాటు

02

# బదిలీ పై వెళ్లిన ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ప్రజా తపన, చిత్తూరు**

డీ.కే.చెరువు పాఠశాల నందు పనిచేసి గడచిన బదిలీల లో బదిలీ పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పార్థసారథి గారికి, ఆంగ్ల ఉపాధ్యాయులు మధుసూధన్ గారికీ, తెలుగు ఉపాధ్యాయులు వెలుగు కుమార్ గారికి పాఠశాల లోని ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యమానికి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి గారి ఆధవర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మణీ, గిరిబాబు,ఉమాదేవి పాల్గొన్నారు..అలాగే పిఎంసి చైర్మన్ నరసింహులు, గ్రామ పెద్దలు చంద్ర, నాగరాజు, లక్ష్మీపతి, సుబ్బన్న , మాణిక్యమ్మ పాల్గొనడం జరిగింది...

## ఎంపీ కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో జోక్యం చేసుకోడానికి తాము సిద్ధంగా లేమని జస్టిస్ కృష్ణమురారి, జస్టిస్ సంజయ్‌కుమార్‌ల ధర్మాసనం తేల్చి చెప్పింది. వాద ప్రతివాదులకు ఎలాంటి అభిప్రాయాలు ఉన్నాయో హైకోర్టు ముందే చెప్పుకోవచ్చని ధర్మాసనం స్వతంత్రత కల్పించింది. సుప్రీంకోర్టు అభిప్రాయాలతో సంబంధం లేకుండా... హైకోర్టు స్వతంత్రంగా తగిన నిర్ణయం తీసుకోవచ్చని తేల్చి చెప్పింది. లిఖితపూర్వక ఆదేశాలు రేపు ఇస్తామని ధర్మాసనం వెల్లడించింది.

## కేబినెట్ సమావేశానికి దూరంగా కిషన్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

పనిచేశారు. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ చేస్తామని కేంద్రం ప్రకటించిందిన విషయం తెలిసిందే. ఈ విస్తరణ జరగకముందు కిషన్ రెడ్డి తన నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించవచ్చు.బీజేపీ అధిష్ఠానం రాష్ట్రాల అధ్యక్షులను మారుస్తూ మంగళవారం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి, బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే ఈటల రాజేంధర్‌కు హైకమాండ్ బాధ్యతలు అప్పగించింది. అలాగే బండి సంజయ్‌కు కేంద్ర సహాయ మంత్రిగా పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై కిషన్‌రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన తన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇప్పటిదాకా లేని ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ పదవిని ఈ సమయంలో ఎందుకు తెచ్చారని.. పూర్తి స్థాయిలో అధికారం ఇవ్వకుండా బాధ్యతలు అనేవి ఎలా ఉంటాయనే భావన కిషన్ రెడ్డిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే కిషన్ రెడ్డికి ఈటల రాజేందర్ పోటీదారుడిగా ఉన్నట్లే కనిపిస్తోందితెలంగాణలో డిసెంబర్‌లో ఎన్నికల జరిగే అవకాశం ఉంది. అయితే ఇప్పటిదాక చాలా నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులుగా ఎవరిని నిలబెడతారో తెలియని పరిస్థితి నెలకొంది. బండి సంజయ్ కొందిరికి హామీ ఇచ్చినప్పటికి అది ఎంతవరకు సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగానే ఉంది. అభ్యర్థుల విషయంలో పార్టీ అధిష్ఠానం ఎవరిపై ఆధారపడనుందనే విషయంలో ఆసక్తి నెలకొంది. ఇతర పార్టీల నుంచి కొంతమందిని బీజేపీలోకి లాగాలని ఈటల రాజేందర్ చూస్తున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో సంతృప్తిగా లేని నాయకుల్ని తమవైపు తీసుకొస్తే పార్టీకి ప్రయోజనం ఉంటుందని ఈటల భావిస్తున్నట్లుగా కనబడుతోంది. ఇక ఇన్నిరోజులు పార్టీ కోసం పనిచేసిన పార్టీ నేతలు కిషన్ రెడ్డిపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## తిరుమలలో మరో చారిత్రాత్మక కట్టడం “పారువేట మండపం” కూల్చివేత



(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించే పురాతన రాతిమండపాన్ని పూర్తిగా తొలగించాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు గత రెండు రోజులుగా ఈ మండపాన్ని కూలదోసే పనులు చేపట్టారు. ఈ స్థానంలో మరింత ఆకర్షణీయంగా స్వామివారి ఉత్సవ సేవలకు అనుగుణంగా నూతన మండప నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ పారువేట మండపం చుట్టూ పరిసర ప్రాంతాలను పారువేట ఉత్సవ సమయంలో భక్తులకు అనుగుణంగా సౌకర్యవంతంగా అభివృద్ధి చేసిన టిటిడి రాతిమండపాన్ని మాత్రం యధాతథంగా ఇంతకాలం అలాగే ఉంచేసింది. అయితే ప్రస్తుతం ఈ మండపం కింది భాగంలోని మండపాన్ని అలాగే ఉంచి పై భాగంలోని మండపాన్ని మాత్రం తొలగించే చర్యలు చేపట్టింది. ఈ రాతి మండపం పై భాగంలో టీటీడీ నిర్మించిన దేవత మూర్తుల ప్రతిమలను సైతం పగలగొట్టి కింద పడదోశారు. మరో రెండు రోజుల్లో రాతి మండపాన్ని కూలదోసి ఆస్థానంలో నూతన నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు. అలాగే కింది భాగంలో ఉన్న రాతి మండపం సైతం పూర్తిగా నిరుపయోగంగా ఉంది. మండపం భూమి లోపలికి ఉండిపోవడంతో అందులో ఎటువంటి వాడకం లేకుండా నిరుపయోగమైన టీటీడీ వస్తు సామాగ్రిని అందులో ఉంచారు.

# హస్తినలో బిజీబిజీగా జగన్

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పించేందుకే ఢిల్లీ వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది. ముందస్తుకు వెళ్లాలంటే కేంద్రం సహకారం తప్పని సరి. కేంద్రం కాదంటే జరిగే చాన్స్ లేదు. ఆరు నెలల ముందు అసెంబ్లీని రద్దు చేసినా కేంద్రం కాదంటే మాత్రం.. రాష్ట్రపతి పాలన అయినా విధిస్తారు కానీ ఎన్నికలు నిర్వహించరు. అయితే ఈ అంశంలో జగన్మోహన్ రెడ్డికి కేంద్రం సపోర్ట్ లభిస్తోందని చెబుతున్నారు. గత కొంత కాలంగా ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాని మోదీకి ముందస్తుకు సహకరించాలన్న విజ్ఞప్తి చేశారని ఆయన మీ ఇష్టం అన్నారన్న ప్రచారం జరుగుతోంది. త్వరలో అసెంబ్లీని రద్దు చేయాలనుకుంటున్నారు కాబట్టి మరోసారి మోదీని కలిసి చెప్పేందుకు వెళ్లారని భావిస్తున్నారు. ఏపీలో ముందస్తు ఎన్నికలు ఖాయమని.. ఈసీ అధికారుల్ని జగన్ సంప్రదించారని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఇటీవల ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎప్పట్నుంచో తెలంగాణతో పాటే ఏపీకి ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. ఈ క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల్ని కూడా ఖరారు చేసుకుంటున్నాయి. ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇప్పటికే ఎన్నికల వాతావరణం పూర్తి స్థాయిలో ఏర్పడింది. ఇక అసెంబ్లీ రద్దు కోసం నిర్ణయం తీసుకుంటే.. డిసెంబర్ లోనే ఏపీలోనూ ఎన్నికలు జరుగుతాయి. జగన్ ఢిల్లీ పర్యటన తర్వాత కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో ముందస్తు ఉంటుందా లేదా అన్నదానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

### జూలై 8 నుంచి కడపజిల్లాలో సీఎం పర్యటన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు కడపజిల్లా పర్యటనకు రానున్నారని అడిషనల్ పీఎస్ టు సీఎం కె.నాగేశ్వరరెడ్డి తెలిపారు.

శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు కళ్యాణదుర్గం నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఇడుపులపాయకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు నేరుగా వైఎస్సార్ ఘాట్ కు చేరుకొని తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళు లర్పించనున్నారు. అనంతరం ఇడుపులపాయలోని ప్రార్థన మందిరానికి వెళతారు. అక్కడ సింహాద్రిపురం మండల నాయకులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 5:30 గంటలకు అక్కడి నుంచి ఇడుపులపాయలోని ఇంటికి వెళ్లనున్నారు.

ఆదివారం నాడు ఉదయం 8.50 గంటలకు ఇడుపులపాయ నుంచి బయలుదేరి గండికోటకు వెళ్లనున్నారు. ఉదయం 9.25 గంటలకు గండికోటలోని ఒబెరాయ్ హోటల్ కు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10.10 గంటలకు గండికోట వ్యూపాయింటు చేరుకోనున్నారు. ??గండికోట నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10.50గంటలకు పులివెందులలోని భాకరాపురం హెలిప్యాడ్ కు చేరుకుంటారు. ఉదయం 11.05 గంటల నుంచి మధ్యాహ్నం 1.40 గంటల వరకు పులివెందులలో నూతన మున్సిపల్ భవనాన్ని, సిటీ ఫారెస్ట్, గరండాల వంక, వైఎస్సార్ ఇస్టా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, న్యూటెక్ బయోసైన్స్ లను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.50 గంటలకు పులివెందులలోని ఆర్‌అండ్ బి అతిథి భవనానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు పులివెందులలోని వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమిని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 3.10 గంటలకు భాకరాపురంలోని హెలిప్యాడ్ కు చేరుకొని ఇడుపులపాయకు వెళ్లనున్నారు. ఇడుపులపాయలో మధ్యాహ్నం 3.35 నుంచి 4.05 గంటల వరకు ప్రజా ప్రతినిధులతో మాట్లాడనున్నారు. సాయంత్రం 4.10 గంటలకు ఇడుపులపాయలోని ఇంటికి వెళ్లనున్నా రు.

సోమవారం నాడు ఉదయం 8.50 గంటలకు ఇడుపులపాయ నుంచి కడపలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని హెలిప్యాడ్ కు చేరుకుంటారు. ఉదయం 9.25 గంటల నుంచి 10 గంటల వరకు ప్రజాప్రతినిధులతో మాట్లాడతారు. రోడ్డు మార్గాన కడపలోని రాజీవ్ మార్గ్ కు చేరుకుని రాజీవ్ పార్క్ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్ ద్వారా కడప సమీపంలోని కొప్పర్తికి చేరుకుంటారు. ఉదయం 11.10 గంటలకు కొప్పర్తిలోని అల్టిక్సన్ యూనిట్ ను ప్రారంభించునన్నారు. ఉదయం 11.35 గంటల నుంచి 11.45 వరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం కడప విమానాశ్రయానికి చేరుకుని మధ్యాహ్నం 12.15కు బయలుదేరి గన్నవరంకు వెళ్లనున్నారు.

# యూసీసీపై పార్టీల వైఖరి ఏంటో చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

జన్మజన్మల బంధం.. విడాకులు అనే ప్రస్తావనే లేదు.. మరి యూనిఫాం సివిల్ కోడ్ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. దేశంలో సగటు జనాభా ఆదాయం తగ్గిపోతే? అంబానీలు, అదానీల ఆదాయాలు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించారు ఉండవల్లి. ఇక, వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు యూనిఫాం సివిల్ కోడ్ పై తమ విధానం ఏంటో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఉండవల్లి.. రేపు పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. అందుకే పార్టీలు తమ వైఖరిని ప్రజలకు వెల్లడించాలన్నారు. సిద్ధాంత కాలుష్యం దేశాన్ని చుట్టేసిందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. దీంట్లో నుంచి బయటపడితే కానీ దేశం అభివృద్ధి సాధించదన్నారు. మహాత్మా గాంధీని ఢిల్లీలో ఉదయం అరెస్టు చేస్తే సాయంత్రానికి కేరళ, కన్యాకుమారి లాంటి చోట్ల కూడా బంద్ అమల్లోకి వచ్చేసేది.. మీడియాకు ఉన్న పవర్ అలాందన్నారు. మరోవైపు.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్ లో పరిశ్రమలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నించారు ఉండవల్లి.. ఇద్దరే పారిశ్రామిక వేత్తలు కాశ్మీర్ లో ప్రాజెక్టులు చేపట్టారని వెల్లడించారు.ఏపీ రాజకీయాలపై, మార్గదర్శి సమస్యపై ఎప్పుడూ తనదైన శైలిలో వ్యాఖ్యలు చేసే కాంగ్రెస్ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఇవాళ మరోసారి స్పందించారు. ఏపీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ పై జరుగుతున్న చర్చపై స్పందించిన ఆయన..పవన్ కళ్యాణ్ బీజేపీతో పొత్తు తర్వాత తాను పెద్దగా దృష్టి పెట్టలేదని తెలిపారు. పవన్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకుంటారో తెలియదు కానీ ఒక కన్ఫ్యూజన్ సృష్టించారని తెలిపారు. మార్గదర్శి విషయంలో తాను చెప్పినవన్నీ నిజాలు అని వారే ఒప్పుకున్నారని ఉండవల్లి తెలిపారు. మార్గదర్శి చిట్ ఫండ్ నిబంధనలు పాటించదన్నారు. రాష్ట్రంలో వైసీపీ తప్ప అన్ని పార్టీలు రామోజీకి సపోర్ట్ చేసాయన్నారు. తాను 15 ఏళ్ల క్రితం మార్గదర్శి విషయంలో చేసిన ఆరోపణలు నిజం అయ్యాయన్నారు. అలాగే పోలవరం డయాఫ్రమ్ వాల్ డ్యామేజ్ లో బాధ్యుల్ని ప్రభుత్వం గుర్తించాలని ఉండవల్లి కోరారు. పోలవరం ప్రస్తుత పరిస్థితిపై శ్వేతపత్రం ప్రకటించాలన్నారు. ఆర్థిక అసమానతలు పోగొట్టడంపై రాజకీయ పార్టీలు ప్రధానంగా దృష్టి పెట్టాలని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న ఉమ్మడి పౌరస్మృతిపై వైసీపీ, టీడీపీ , జనసేన శ్వేతపత్రం ప్రకటించాలని ఆయన కోరారు. బీజేపీ తో కలిసి ఉన్నంత మాత్రాన గుడ్డిగా బీజేపీకి మద్దతు ఇవ్వబోమని పవన్ చెప్పారని గుర్తుచేశారు. అందుకే జనసేన ను కూడా శ్వేతపత్రం అడుగుతున్నట్లు ఉండవల్లి తెలిపారు.

# ఆదివాసీల సుదీర్ఘ పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

నేడు, అనేక గిరిజన గ్రామాలు వైద్యం, విద్య మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలకు దూరంగా ఉన్నాయి. కొన్నేళ్లుగా ఆదివాసీలు బతుకు పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. వారి నివాసాలు ఒకప్పుడు సహజ వనరులతో సమృద్ధిగా ఉండేవి. అనేక దేశాల్లో ఆదివాసీలకు ఇప్పటికీ తగిన గుర్తింపు మరియు రక్షణ లేదు. అడవి తల్లి ఒడిలో సహజ వనరులను కాపాడుకోవడంలో గిరిజనులు చేస్తున్న కృషి ఎనలేనిది. సహజ వనరులను కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సహజ వనరుల పరిరక్షణ కోసం ఆదివాసీల సహకారం, పోరాటం గొప్పది. ఆధునిక సమాజంలో కొత్త పోకడలతో దూసుకెళ్తున్నా.. ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ తమ ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్తు తరాలకు అందిస్తున్నారు. ఇటువంటి ఆదివాసీయుల కళ ఎట్టకేలకు నెరవేరింది. 75 ఏళ్ల పాటు ఆదివాసీలు చేసిన పోరాటం నేటితో ఫలించింది. ములుగు జిల్లా మండపేట మండలంలోని 23 గ్రామాలు షెడ్యూల్ ప్రాంతాలేనని కోర్టు తీర్పుతో ఆదివాసీలకు పండగవాతావరణం నెలకొంది.

# భోగాపురం ఎయిర్ పోర్టుకు అల్లూరి పేరు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు అన్ని పార్టీల రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు. వంద సంవత్సరాల క్రితం 27 ఏళ్ల వయసులోనే చనిపోయన అల్లూరిని ఇప్పటివరకు సమాజం గుర్తుంచుకుందంటే అదే ఆయన గొప్పతనమని చంద్రబాబు నాయుడు అన్నారు.అలాంటి మహనీయుల్ని మనం గౌరవించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. 2014లో తాను సీఎం అయిన తర్వాత అల్లూరి సీతారామరాజు జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించాలని జీవో విడుదల చేశానని చెప్పారు. ప్రస్తుతం కేంద్రం కూడా అల్లూరి జయంతని



వైభవంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభత్వం మాత్రం ఆయన్ని వదిలేయడం దురదృష్టకరమని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ముఖ్యమైన కార్యక్రమాలు ఏముంటాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలవరంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం..?

**ఏలూరు, జూలై 5 :**

పోలవరంలో ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమై ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణం కంటే ముందు కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టడానికి కేంద్ర జలసంఘం సూత్రప్రాయంగా అమోదం తెలిపింది. డయాఫ్రం వాల్‌కు మరమ్మతులు చేపట్టడం కంటే కొత్త నిర్మాణం చేపట్టడమే మేలని భావిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన డయాఫ్రం వాల్‌ను పూర్తి చేయకుండా ప్రాజెక్టు ముందుకు కదిలే పరిస్థితి లేకపోవడంతో కొత్త నిర్మాణం చేపట్టాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. వరదల్లో దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ స్థానంలో కొత్తగా మరో డయాఫ్రమ్ వాల్ నిర్మించడానికి కేంద్రం సూత్రప్రాయ అంగీకారాన్ని తెలిపింది. వచ్చే సోమవారంలోగా తుది నిర్ణయం చెప్పాలని అధికారులకు ఆదేశించారు.మరోవైపు పోలవరం ప్రాజెక్టు తొలిదశ పనులు పూర్తి చేయడానికి అవసరమైన రూ.17,148 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర కేబినెట్‌కు పంపాల్సిన ప్రతిపాదనలను ఈనెల 31లోగా సిద్ధంచేయాలని కేంద్ర జల్‌శక్తి శాఖ, సీడబ్ల్యూసీ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులకు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని సోమవారం ఢిల్లీలో సమీక్షించారు.పోలవరం ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మించాల్సిన చోట దెబ్బతిన్న ప్రాంతాలపై చర్చించారు. గ్యాప్–2లో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న చోట, దానికి సమాంతరంగా 'యూ' ఆకారంలో కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మించి పాత దానితో అనుసంధానం చేసే పనులపై నిర్మాణ సంస్థ మేఘా అనుమానాలు వ్యక్తంచేస్తోందని మంత్రి షెకావత్‌కు కేంద్ర జల్‌శక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరాం వివరించారు.పాత డయాఫ్రమ్ వాల్‌లో దెబ్బతిన్న 30 శాతం చోట్ల కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందని, ప్రాజెక్టు



గ్యాప్–2లో మొత్తం 1,396 మీటర్ల పొడవునా కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందని కేంద్ర మంత్రి షెకావత్ ప్రశ్నించారు.కేంద్ర మంత్రి సందేహాలపై సీడబ్ల్యూసీ చైర్మన్ కుశ్వీందర్‌సింగ్ వోరా స్పందిస్తూ.. పాత డయాఫ్రం వాల్‌లో దెబ్బతిన్న 30 శాతం చోట్ల కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.400 కోట్లు ఖర్చయితే, మొత్తం 1,396 మీటర్ల పొడవున కొత్తగా డయాఫ్రమ్ వాల్ వేయడానికి రూ.600 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు చెప్పారు. దీనిపై షెకావత్ స్పందిస్తూ కొత్త నిర్మాణం చేపట్టడానికిఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దీనిపై సాంకేతిక అంశాలపై సోమవారంలోగా తుది నిర్ణయాన్ని వెల్లడించాలని సీడబ్ల్యూసీ చైర్మన్ వోరాకు మంత్రి షెకావత్ సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ సి. నారాయణరెడ్డి, పీపీఏ సీఈఓ శివ్‌నందన్‌కుమార్‌లు ప్రాజెక్టు వద్ద ప్రస్తుత పరిస్థితి వివరాలను తెలిపారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్–2లో వరదల ఉధృతికి ఏర్పడిన అగాథాలలో ఇసుక పూడ్చివేత పనులు పూర్తయ్యాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా యథాస్థితికి తెచ్చే పనులు చేస్తున్నామని అధికారులు చెప్పారు. షెడ్యూలు ప్రకారమే పనులు చేస్తుండటంతో మంత్రి షెకావత్ సంతృప్తి వ్యక్తంచేశారు.ప్రాజెక్టు తొలిదశ పూర్తికి రూ.12,911.15 కోట్లను మంజూరు చేసేందుకు కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించింది. 41.15 మీటర్ల కాంటూరు పరిధిలోకి మరో 36 గ్రామాలు వస్తాయని.. అక్కడి నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని శశిభూషణ్‌కుమార్ చెప్పారు. ఆ వ్యయాన్ని కూడా కలుపుకుంటే.. తొలిదశ పూర్తికి రూ.17,148 కోట్లు అవసరమని కేంద్ర మంత్రికి వివరించారు. ఇందుకు మంత్రి షెకావత్ అంగీకరించారు.పరిహారం చెల్లింపుకు సంబంధించిన ప్రతిపాదనలను ఈనెల 15లోగా సీడబ్ల్యూసీకి పోలవరం ప్రాజెక్టు అథారిటీ పంపాలని, ఈనెల 31లోగా కేంద్ర జల్‌శక్తి శాఖకు పంపాలని ఆదేశించారు. ఆ ప్రతిపాదనలు కేంద్ర కేబినెట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదం తీసుకుని, ప్రాజెక్టుకు నిధులు విడుదల చేస్తామని షెకావత్ హామీ ఇచ్చారు.

# ఏపీలో కాపు రాజకీయాలు

**విజయవాడ, జూలై 5 :**

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత రాజకీయాలు కాపులను కేంద్రంగా చేసుకొనిన సాగుతున్నాయి. ప్రధానంగా కాపులు ఆరాధ్యుడిగా భావించే వంగవీటి మోహన రంగా జయంతిని అటు తెలుగు దేశం, ఇటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పోటా పోటీగా నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కులాల వారీగా రాజకీయాలు వేడి మీద ఉన్నాయి. ప్రస్తుతం కాపు సామాజిక వర్గాన్ని కేంద్రంగా చేసుకొని నడుస్తున్న రాజకీయంపై అధికార ప్రతిపక్ష పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాయి. ఇటీవల తుని రైలు ఘటనలో రైల్వే కోర్ట్ లో కేసును ఎత్తివేయటం నుంచి మెదలయిన రాజకీయం, జనసేన అధినేత పవన్ వారాహి వాహనంపై రాష్ట్ర పర్యటనలు చేయటం వరకు ఆసక్తిగా మారాయి. ఇదే సమయంలో మాజీ శాసన సభ్యుడు వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు రావటంతో పోటీ పోటీగా తెలుగు దేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కాపు నాయకులు వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. అధికార పక్షం నిర్వహించిన జయంతి కార్యక్రమం అయినప్పటికి రాజకీయాలకు అతీతంగా, కులాలకు అతీతంగా నేతలు పాల్గోన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కీలక నేతలు హజరయ్యారు. రంగా హత్య ఆ నాటి తెలుగు దేశం నేతల హయాంలో జరిగిందేనని అయితే, రంగా వారసుడు వంగవీటి రాధా కూడా తెలుగు దేశం పార్టిలో చేరటాన్ని నాయకులు తప్పు బట్టారు. అంతే కాదు ప్రస్తుతం రాజకీయ పొత్తుల్లో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం వంగవీటి మోహన రంగాను హత్య చేసిన తెలుగు దేశం పార్టి తో చేతులు కలపటంపై వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. వంగవీటి మోహన రంగా బతికున్నప్పుడు కూడ కాంగ్రెస్ పార్టిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహిత సంబంధాలు ఉండేవని, ఇరువురు నేతలు కమిట్ మెంట్ తో పని చేశారని నేటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. అటు రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్ లో కూడ కాపులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అంటున్నారు. ఇప్పుడు జగన్ సైతం కాపులకు మంత్రి పదవులు ఇవ్వటంతో పాటుగా నామినేటెడ్ పదవులు కట్టబెట్టారని, తెలుగుదేశం హయాం లో తుని రైలు ఘటనను కేంద్రంగా చేసుకొని కాపుల పై కేసులు పెట్టి, బెదిరింపులకు పాల్పడి, అరెస్ట్ లు చేస్తే, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తుని ఘటన కేసులను ప్రభుత్వమే వెనక్కి తీసుకున్న ఘనటలు ఉన్నాయని, కాపు నేతల పై పెట్టిన కేసులను ఎత్తేశారని అంటున్నారు.తెలుగు రాష్ట్రాల్లో వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను భారీగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం, వైసీపీ నేతలు పోటా పోటీగా జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. విజయవాడ లోని వంగవీటి మోమన రంగా నివాసం వద్ద ఆయన కాంస్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా తో పాటుగా పలువురు తెలుగు దేశం నాయకులు నివాళులు అర్పించారు.

# స్నానం చేద్దామని కాలువలోకి తోసేశాడు

**కరీంనగర్, జూలై 5 :**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో దారుణం జరిగింది. వరద కాలువ వద్ద స్నానం చెద్దామని తన భార్యను నమ్మించి అందులో తోసేసిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కోరుట్ల పట్టణంలోని గంగంపేట గ్రామంలో అబ్దుల్ జామెర్ (28) కు జగిత్యాల పట్టణానికి చెందిన సాజిదాబేగం(21) తో సంవత్సరం క్రితమే పెళ్లి జరిగింది. ఆ తర్వాత వీళ్లిద్దరి మధ్య తరచుగా గొడవలు జరుగుతూ ఉండేవి. సోమవారం రోజున ఉదయం అబ్దుల్ తన తల్లికి ఫోన్ చేశాడు. తన భార్యను కోరుట్లలో జగిత్యాల బస్సు ఎక్కించాలని ఆమెకు చెప్పాడు.అయితే కూతురు జగిత్యాలకు చేరుకోకపోవడంతో అల్లడుపై అనుమానం వచ్చింది. దీంతో కోరుట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అలాగే జగిత్యాల బస్టాండ్‌లో సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించారు. అయితే ఆ భార్యభర్తలు బస్టాండ్‌కు రాలేదని నిర్ధారించారు. ఇక భర్త అబ్దుల్ జామెర్‌పై అనుమానం వచ్చిన పోలీసులు విచారణ చేపట్టాడు. తమదైన శైలిలో విచారించగా హత్య విషయం బయటపడింది. అబ్దుల్ తన భార్యకు కథలాపూర్ వరద కాలువలోకి తీసుకొచ్చానని.. ఆ తర్వాత ఆమెను అందులో తోసేసినట్లు ఒప్పుకున్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సాజిదాబేగం మృతదేహాన్ని బయటికి తీసి శవపరీక్షకు తరలించారు.

# బండి సంజయ్‌కి సంఘ్ మద్దతు

**హైదరాబాద్, జూలై 5 :**

తెలంగాణ అధ్యక్షుడి మార్పుపై అధినాయకత్వం మరోసారి ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది. ఇప్పటికే బండి సంజయ్‌ను ఢిల్లీ పిలిచి మాట్లాడిన హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సైలెంట్‌గా పరిస్థితులు గమనిస్తోంది. బండి సంజయ్‌కు ఆర్ఎస్ఎస్ మద్దతు గట్టిగా ఉన్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో పార్టీకి ఊపు తీసుకొచ్చింది బండి సంజయ్. ఈ విషయాన్ని ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎవరిని అడిగినా చెప్తారు. అదే టైంలో పార్టీలో వర్గాలు కూడా ఎక్కువ అయ్యాయి అనేది కఠోర సత్యం. దీని ఫలితంగానే బండి సంజయ్ మార్పు ఖాయమని చాలా మంది అనుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న టైంలో అందర్నీ కలుపుకొని వెళ్లే వ్యక్తికి పగ్గాలు అప్పగించాలని, దూకుడు కంటే వ్యూహాత్మకంగా వెళ్లే వ్యక్తి అసవరం అవుతాడని పార్టీ హైకమాండ్ ఆలోచన. అందుకే కిషన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకొచ్చింది. బండి సంజయ్ మార్పును ఆర్ఎస్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీకి తెలంగాణలో మైలేజ్ తీసుకు రావడంపై మరో వ్యక్తిని నియమించడం పైకొనితెచ్చుకున్నట్టేనని కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపించినట్టు అవుతుందని ఆ విభాగం వాదిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సవాల్ చేయడంలో సంజయ్ విజయం సాధించారని, తెలంగాణలో బీజేపీని తన సమీప ప్రత్యర్థిగా గుర్తించేలా అధికార పార్టీని పరుగెత్తించారని ఆర్ఎస్ఎస్ నేతలు చెబుతున్నారు. ఈ సమయంలో బండి సంజయ్‌ను తప్పిస్తే పార్టీ కేడర్ ఒక్కసారిగా డీలాపడిపోతందని వాదిస్తున్నారు. తెలంగాణ పరిణామాలను బీజేపీ హైకమాండ్ నిశితంగా గమనిస్తోంది. సంజయ్‌కు మద్దతుగా సోషల్ మీడియాలో నడుస్తున్న క్యాంపెయిన్‌ను కూడా పరిగణలోకి తీసుకుంటోంది. ఆయన అభిమానులు, బీజేపీ అభిమానులు, ఆర్ఎస్ఎస్ ఫాలోవర్స్ పెడుతున్న పోస్టింగ్స్‌పై బీజేపీ అధినాయకత్వం దృష్టికి వెళ్లినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే సోమవారం ప్రకటించాల్సిన నిర్ణయాన్ని బీజేపీ అధినాయకత్వం వాయిదా వేసుకుంది. దీన్ని ఇంకా లాగడం కూడా మంచిది కాదని భావిస్తోంది. సంజయ్‌కు కేంద్రమంత్రివర్గంలో చోటు ఇచ్చి అనుకున్న మార్పులు కంటిన్యూ చేయడమా.. లేకుంటే బండి సంజయ్‌ను కంటిన్యూ చేయడమా అనేది తేల్చేయనుంది. దీనిపై ఇప్పటికే మథనం మొదలు పెట్టిన బీజేపీ అగ్రనాయకత్వం... ఒకట్రెండు రోజుల్లో ఓ నిర్ణయం ప్రకటించనుంది.బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ హైదరాబాద్ వస్తున్నారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై నేతలతో చర్చించనున్నారు. రెండు రోజుల పాటు ఇక్కడే ఉండే తీసుకోవాల్సిన మార్పులపై అభిప్రాయసేకరణ చేయనున్నారు. వీటితోపాటు కొద్ది రోజులుగా నేతలు వినిపిస్తున్న అసంతృప్తి స్వరాలను కూడా కూల్ చేసేందుకు ఆయన మీటింగ్స్ పెడుతున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మన జీవితంలోని కొన్ని అధ్యాయాలు ముగింపు దశకు రాకముందే ముగిసిపోతుంటాయి " అని తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వేదం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి నుంచి బండి సంజయ్ ను తప్పించిన బీజేపీ అధిష్ఠానం, ఆయన స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిన తర్వాత ఆయన సోషల్ మీడియాలో భావోద్వేగంతో ఓ పోస్ట్ పెట్టారు. తన పదవీకాలంలో విచారించదగ్గ ఘటనలేవీ లేకపోవడం సంతోషదాయకమని, అందరూ కూడా మర్చిపోలేని మధురానుభూతులు అందించారని పేర్కొన్నారు. అరెస్టుల సమయంలో, దాడులకు గురైన సమయంలో, ఉల్లాసంగా ఉన్నప్పుడు కూడా వెన్నంటి నిలిచారని ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా తన పోరాటంలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదని, వారికి హేట్సాఫ్ చెబుతున్నానని వెల్లడించారు. అరెస్ట్ లకు, దాడులకు భయపడకుండా, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. వాన లేదు, ఎండా లేదు? కార్యకర్తలు అన్ని వేళలా తనకు తోడుగా ఉన్నారని బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. తన పదవీకాలంలో పొరబాటున ఎవరినైనా బాధించి ఉంటే, తనను క్షమించాలని, వారి ఆశీస్సులు అందించాలని కోరారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో మద్దతు ఇచ్చి, ప్రేమాభిమానాలు ప్రదర్శించిన కార్యకర్తలకు, ప్రోత్సహించిన బీజేపీ కేంద్ర నాయకత్వానికి, తెలంగాణ బీజేపీ నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసంగ్రామ యాత్రలో మనస్ఫూర్తిగా స్వాగతించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నానని పేర్కొన్నారు. ముఖ్యంగా, తాను ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన కరీంనగర్ ఓటర్లకు, కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని బండి సంజయ్ వివరించారు. అరెస్ట్ లకు, దాడులకు భయపడకుండా, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. వాన లేదు, ఎండా లేదు? కార్యకర్తలు అన్ని వేళలా తనకు తోడుగా ఉన్నారని బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. తన పదవీకాలంలో పొరబాటున ఎవరినైనా బాధించి ఉంటే, తనను క్షమించాలని, వారి ఆశీస్సులు అందించాలని కోరారు.

# మైనారిటీ నేతలతో వైకాపా భేటీ

**విజయవాడ**



రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ పథకాల ప్రచార కార్యక్రమం 'హర్ దిల్ మే వైఎస్ఆర్' కార్యక్రమంలో భాగంగా జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ బుధవారం విజయవాడ, ఫోర్మెన్ బంగ్లా ఎట్టికట్ట వద్ద గల అక్బరీ మసీదు వద్ద స్థానిక ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ మసీదు ఇమామ్,మౌసన్ల జీతాలు,షాదీ తోఫా,నవరత్నాల పథకాలలో భాగంగా కోట్లాది రూపాయల లబ్ది వంటి సంక్షేమ కార్యక్రమాలని అమలు చేస్తూనే,మరో పక్క మైనారిటీలకు భద్రతకు ముప్పుగా పరిణమించిన ఎన్ సి ఆర్ లాంటి చట్టాలు వచ్చినప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వం తక్షణం స్పందించి ఆ చట్టం అమలుకు నిరాకరించడమే కాకుండా ఎన్ సి ఆర్ కి వ్యతిరేకంగా అసెంబ్లీలో బిల్లు పెట్టి,దాన్ని ఆమోదింపచేసి కేంద్రానికి పంపించారని గుర్తు చేసారు.మైనారిటీ వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంక్షేమ పాలనకు,పేదల పక్షాన నిలబడి పెత్తందార్లతో పోరాటం చేస్తున్న సంక్షేమ రథసారధి జగనన్న కు అందరూ అండగా నిలవాలని కోరారు.మైనారిటీల పక్షపాతి స్థానిక శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారికి మద్దతు తెలపాలని కోరారు.సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం మైనారిటీ వర్గాలకు చేసిన మేలును గణాంకాలతో వివరించారు.సంక్షేమ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీ సీరంశెట్టి పూర్ణచంద్రరావు మైనారిటీ నాయకులు షేక్ సలీం,సుభాని ఖాన్,షేక్ బడేమియా,షేక్ బాజి షహీద్,అన్సారీ బేగ్,షేక్ రసూల్,చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బండి'ని తొలగించారని యువనేత ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం

**ఖమ్మం /హైదరాబాద్ జూలై 5**

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను తొలగించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని అధిష్టానం నియమించిన సంగతి తెలిసిందే. దీంతో అధిష్టానం బండి వర్గం తీవ్ర అసంతృప్తితో రగిలిపోతోంది. ఇప్పటికే ఒకరిద్దరు ముఖ్య అనుచరులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఇదిలా ఉంటే.. బండిని పదవి నుంచి తొలగించారని తీవ్ర మనస్థాపానికి గురై బీజేపీ ఖమ్మం అర్బన్ ఉపాధ్యక్షుడు, యువనేత గజ్జల శ్రీనివాస్ ఆత్మహత్యకు యత్నించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మాహత్యాయత్నం చేశారు. శ్రీనివాస్ కనిపించకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఇంటి తలుపులు పగులగొట్టి చూడగా.. ఫ్యాన్‌కు వేలాడుతున్న అతడ్ని చూసి హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ నేతలు ఆస్పత్రికి చేరుకుని శ్రీనివాస్‌ను పరామర్శించి.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సమాచారం అందుకున్న బండి సంజయ్ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. బుధవారం మధ్యాహ్నం శ్రీనివాస్ చికిత్స పొందుతున్న ఆస్పత్రికి బండి వెళ్తారని తెలుస్తోంది.

ఇక సెలవు అన్నా..!'నాపేరు గజ్జల శ్రీనివాస్.. ఖమ్మం భారతీయ జనతాపార్టీ అర్బన్ టౌన్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నాను. బండి సంజయ్ అన్నను అధ్యక్ష పదవి నుంచి తొలగించడం నాకు బాధాకరం. నేను జీర్ణించుకోలేకపోతున్నాను. అంతేకానీ నాకు ఎవరి మీదా కోపం కాదు. నేను అన్నమీద పెంచుకున్న ప్రేమతో ఆత్మహత్య చేసుకుంటున్నాను. జై బీజేపీ.. జై బండి సంజయ్ అన్నా.. ఇక సెలవు' అని సూసైడ్ నోట్‌లో శ్రీనివాస్ రాశారు.రాజీనామాల పర్వం!

ఇదిలా ఉంటే.. బండిని పదవి నుంచి తొలగించడాన్ని జీర్ణించుకోలేక బీజేపీ నల్గొండ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వరరావు రావు తన పదవికి రాజీనామా చేశారు. 2023లో బీజేపీ అధికారం చేపట్టాలని దృఢ సంకల్పంతో పనిచేసినటువంటి, ఒక సమయంలో మతోన్మాదులు సంజయ్ ఇంటిపై రాళ్లు రువ్వి భయభ్రాంతులకు గురిచేసినా అదరక, బెదరక రెట్టింపు ఉత్సాహంతో పనిచేశారని రాజీనామా లేఖలో రాసుకొచ్చారు. బండి లాంటి నాయకుడు అధ్యక్ష పదవికి రాజీనామా చేయడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. ఆయన రాజీనామా తనను ఎంతో కలచివేసిందని అందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు లేఖలో నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# అమెరికాలో మంత్రి ఎర్రబెల్లికి ఘనస్వాగతం

**వరంగల్**



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఆమెరికా రాజధాని వాషింగ్టర్ డీసీలో ఘన స్వాగతం లభించింది. అయన పలువురు ఎన్ అర్ ఐ లు ఎయిర్ పోర్టు లో స్వాగతం పలికారు. మంత్రి ఎర్రబెల్లి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బి అర్ ఎస్ జెండాలు కట్టి, మంత్రిని ఊరేగింపు గా ఆయన బస చేసే హోటల్ వరకు తీసుకెళ్లారు. ఆ కార్యక్రమంలో అక్కడి తెలుగు వారు, బీఆర్ ఎస్ అభిమానులు పాల్గోన్నారు.

## గోడకూలి నలుగురు మృతి

**విజయనగరం**

తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. కోయంబత్తూరులో నిర్మాణంలో ఉన్న ఓ కాలేజీ ప్రహారీ గోడ కుప్పకూలడంతో ముగ్గురు కూలీలు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు విజయనగరం జిల్లా బాడంగి మండలం వీరసాగరం గ్రామానికి చెందినవారు. మృతులు కొల్లి జగన్నాథ్, రాపాక కన్నయ్య, నక్కల సత్యంగా గుర్తించారు. ఈ గ్రామం నుంచి ప్రతి సంవత్సరం 30 నుంచి 40 కుటుంబాలు చెన్నై ఉపాధి కోసం వెళ్తారు, గత ఐదు సంవత్సరాల నుంచి వెళ్తున్నారు, వీళ్ల ముగ్గురిపై వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి, ఆంధ్ర తమిళనాడు ప్రభుత్వాలు ఈ కుటుంబాల్ని ఆదుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బోల్తా పడిన ప్రైవేట్ స్కూల్ బస్సు

**పల్నాడు**

పల్నాడు జిల్లా నరసరావుపేట లో దారుణం జరిగింది. విధ్యార్థులకు ప్రమాదం తృటిలో తప్పింది. ఘటనలో ఓ విద్యార్థి తొంటికి తీవ్ర గాయం కాగా 15 మంది విధ్యార్థులకు స్వల్ప గాయాలుఅయ్యాయి. ఆక్స్ఫర్డ్ స్కూల్ కి చెందిన స్కూలు బస్సు బుధవారం ఉదయం పమిడిమర్రు గ్రామం దగ్గర బోల్తా కొట్టింది. ఘటనలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవర్ డ్రైవింగ్ చేశాడని ప్రత్యక్ష సాక్షుల ఆరోపించారు. స్థానికులు విధ్యార్థులను రక్షించి బస్సు నుండి బయటికి తీసారు. పామిడిమార్రు నుండి నరసరావుపేట వస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. రోడ్డుపై వాహనం అడ్డుగా ఉన్న క్రమంలో అడ్డు తప్పించబోయి బస్సు బోల్తా పడింది. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు డ్రైవర్ ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## న్యాయవాదుల నిరసన

**విశాఖపట్నం**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విశాఖ జిల్లా కోర్ట్ ఆవరణలోన్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు.కోర్టు ఆవ రణ లో న్యాయవాదులు ప్లకార్డులతో నిరసన తెలిపా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత న్యాయ వాదుల సంఘం పిలుపు మేరకు ఈ కార్యక్ర మం చేప ట్టామన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం జాతీయ స్థాయిలో వెంటనే అమలు చేయాలన్నారు. డెత్ వెల్ ఫర్ ఫండ్ను పది లక్షలకు పెంచాలని, యువ న్యాయ వాదులకు లా నేస్తం నిధులను ప్రతినెలా చెల్లించాలని, పెండింగ్లో ఉన్న 30 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వరాహాల స్వామికి భారీగా ఆదాయం



**విశాఖపట్నం**

విశాఖ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారికి భారీ ఆదాయం సమాకూరింది.14 రోజులకు గాను నగదు 2,05,72,705 లక్షలు హుండీ ఆదాయం వచ్చింది.కానుకల రూపములో బంగారం 500 గ్రాములు, వెండి 013 కేజీల 500 గ్రాములు,భక్తు లు హుండీ ద్వారా సమర్పించుకు న్నా రు.హుండీ లెక్కింపు ఆలయకార్య నిర్వాహణాధికారి త్రినాధ రావు ఆధ్వ ర్యంలో ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ శ్రీనివా సరాజు ఆలయ సహాయ కార్యనిర్వా హణాధికారి భ్రమరాంబ పాల్గొన్నారు.

## నేడు పెండెకల్లు కు ఎమ్మెల్యే శ్రీదేవి రాక

**తుగ్గలి**

పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి గురువారం రోజున పెండెకల్లు ఆర్.ఎస్ గ్రామానికి విచ్చేస్తున్నట్లు జేమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జేమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరమును గురువారం ప్రారంభిస్తారన్నారు.ఉచిత వైద్య శిబిరంలో గుండె,ఊపిరితిత్తులు ,మూత్రపిండం, ఎముకలు,నరాలకు సంబంధించిన ప్రేత్యేక వైద్యులు విచ్చేస్తున్నారన్నారు.చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల వారు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకొవాలన్నారు.వైద్య పరీక్షలు, మందులు హాస్పిటల్ వారు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు.

## టీడీపీ భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్ర

**పెద్దాపురం**

పెద్దాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో తెలుగు పార్టీ భవిష్యత్తు గ్యారంటీ చైతన్య బస్సు యాత్ర ప్రారంభం అయింది. నియోజకవర్గంలో టీడీపీ హయంలో పూర్తయ్యి, ప్రారంభమై ఇప్పటికి పూర్తికానీ ప్రభుత్వ పనులను పరిశీలించి టీడీపీ నేతలు సెల్ఫీలు దిగారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, వాసిరెడ్డి ఏసుదాసుపలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఓ వైపు అంతర్గత పోరు.. మరోవైపు అధిష్టానం ఆదేశాలు

**హైదరాబాద్, జులై 5 :**

తెలంగాణ బీజేపీ.. ఓ వైపు అంతర్గత పోరు.. మరోవైపు అధిష్టానం ఆదేశాలు.. ఎన్నికలకు సమాయత్తం.. మార్పు మొదలుకాబోతోంది.. ఇలా ఎన్నో చర్చలు.. మరెన్నో ప్రచారాలు.. ఈ తరుణంలోనే తెలంగాణ బీజేపీ నాయకత్వ మార్పు విషయంలో.. అంతా అనుకున్నట్లే జరిగింది.. అధిష్టానం నాయకత్వ మార్పుకే పచ్చజెండా ఊపింది.. వరుసగా కీలక నాయకులతో భేటీ అయిన అధిష్టానం సంచలన నిర్ణయం తీసుకుంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని నియమించింది. అంతేకాకుండా ఈటల రాజేందర్ కు కూడా కీలక పదవిని ప్రకటించింది. తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గా ఈటల రాజేందర్ ను ప్రకటించింది. ఈ ప్రకటనకు ముందు బండి సంజయ్ తెలంగాణ బీజేపీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అయితే, ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కేంద్ర క్యాబినెట్ లోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. ఇంకా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అయితే, బండి సంజయ్ నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్తామని ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన బీజేపీ హైకమాండ్.. ఆయన్ను కాదని.. కిషన్ రెడ్డికి అప్పగించడం పట్ల కొందరు.. ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి బండి సంజయ్ రాజీనామా చేసిన సందర్భంగా ఆయనకు మద్దతుగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నల్లగొండ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్ రావు ప్రకటన విడుదల చేశారు. పార్టీ కోసం బండి సంజయ్ తన ప్రాణాన్ని, కుటుంబాన్ని పక్కన పెట్టి మరి.. రాష్ట్రంలో బలమైన ప్రత్యర్థిగా నిలిపారని.. అందరికీ ధైర్యాన్ని నింపిన బండి సంజయ్.. ఇప్పుడు రాజీనామా చేయడంతో పార్టీ గురించి ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. ఆయన రాజీనామాకు నిరసనగా తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# 14 కోట్లు సర్దేసింది

**హైదరాబాద్, జులై 5 :**

గుండీలు, సబ్బు బిళ్లలు, హ్యాండ్ బ్యాగు అంచులు... ఇలా అన్నింటిలో డ్రగ్స్ పొడిని పెట్టి అక్రమంగా హైదరాబాద్ తీసుకు రావాలనుకుంది. సినిమాలు చూసి ఈ తెలివి నేర్చుకుందా.. లేక మరెవరైనా ఈమెకు అలా చేయమని చెప్పారో తెలియదు కానీ అద్భుతమైన ప్లాన్ వేసి అక్రమంగా డ్రగ్స్ సరఫరా చేయాలనుకుంది. చివరకు పోలీసులకు చిక్కి ప్రస్తుతం ఊచలు లెక్కబెడుతోంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.14.2 కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ ను సదరు మహిళ నుంచి స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. రాష్ట్రంలోకి ముఖ్యంగా హైదరాబాద్‌లోకి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నా.. ఏదో రకంగా డ్రగ్స్ సరఫరా జరుగుతూనే ఉంది. నైరోబీ నుంచి షార్జా మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిందో మహిళ. అయితే బురుండీ దేశానికి చెందిన 43 ఏళ్ల మహిళ ఎయిర్ అరేబియా ఎయిర్ వేస్ విమానం జీ9458లో ఆదివారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. అయితే మహిళ పద్ధతి కాస్త తేడాగా, భయంగా కనిపించడంతో కస్టమ్స్ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో వెంటనే ఆమెను పక్కకు పిలిచి ఆమె లగేజీని తనిఖీ చేశారు. ఓ సంచిలో ఆఫ్రికా సంప్రదాయ దుస్తులు ఎనిమిది, మూడు సబ్బులు, ఒక హ్యాండ్ బ్యాగ్ ఉన్నాయి.ఇంత సింపుల్ లగేజీతో వచ్చిన ఆమె ఎందుకు కాస్త కంగారుగా భయంతో ఉందని అధికారులకు అనుమానం వచ్చింది. ఆమె లగేజీని కాస్త నిశితంగా పరిశీలించగా అధికారులు షాక్ కు గురయ్యారు. ఆఫ్రికా సంప్రదాయ దుస్తులకు ఉన్న పెద్ద పెద్ద గుండీల్లో, సబ్బుల మధ్య ప్లాస్టిక్ కవర్ లో, హ్యాండ్ బ్యాగ్ అంచుల్లో హెరాయిన్ ఉన్నట్లు అర్థం అయింది. అయితే పౌడర్ రూపంలో ఉన్న హెరాయిన్ ను పొట్లాల్లో పెట్టి.. వాటిని గుండీలు, సబ్బులు, హ్యాండ్ బ్యాగ్ అంచుల్లో అమర్చినట్లు గుర్తించారు. 2.27 కిలోల ఆ హెరాయిన్ విలువ మార్కెట్ ధర ప్రకారం రూ.14.2 కోట్లు ఉంటుందని అధికారులుల చెబుతున్నారు. అయితే అక్రమంగా డ్రగ్స్ సరఫరా చేయాలనుకున్న మహిళపై ఎన్డీపీఎస్ యాక్ట్ 1985 ప్రకారం కేసు నమోదు చేసిన అధికారులు... ఆ మహిళను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఇంత పెద్ద మొత్తంలో హెరాయిన్ ను హైదరాబాద్ కు పంపింది ఎవరు, ఇక్కడ వాటిని తీసుకునేది ఎవరు అనే దానిపై కస్టమ్స్ అధికారులు దృష్టి సారించారు. కస్టమ్స్ అధికారులే కాకుండా రాష్ట్ర పోలీసులు కూడా మహిళ డ్రగ్స్ ను ఎవరికి అందజేసేందుకు తీసుకు వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ మూర్ఖత్వం, అహంభావం పోలవరం నిర్మాణానికి శాపాలు

### మాజీమంత్రి దేవినేని ఉమా

**అమరావతి జులై 5**

సీఎం జగన్ రెడ్డి మూర్ఖత్వం, అహం భావం పోలవరం నిర్మాణానికి శాపాలుగా మారాయని, పోలవరం నిలిచిపోవడానికి ప్రధానకారకుడు ముఖ్యమంత్రేనని టీడీపీ నేత, మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆరోపిం చారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విజయవాడ లో మీడియాతో మాట్లాడుతూ కేంద్రమంత్రి షెకావత్ వ్యాఖ్యలపై జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పోలవరంలో జరుగుతున్న పనుల్ని రద్దు చేయవద్దని, కొత్త ఏజెన్సీ లను పెట్టవద్దని పీపీఏ కేంద్ర ప్రభుత్వం చెప్పినా జగన్ రెడ్డి మూర్ఖత్వంతో ముందుకెళ్లారని విమర్శించారు. కొత్త సంస్థలకు పనులు అప్పగిస్తే, జరిగే తప్పిదాలకు ఎవరు బాధ్యత వహిస్తారన్న కేంద్ర ప్రభుత్వ ప్రశ్నకు ముఖ్యమంత్రి నోరెత్తలేదన్నారు.కమిషన్లకు ఆశపడి, పోలవరం పవర్ ప్రాజెక్ట్ కొట్టేయాలన్న



దుర్మార్గపు ఆలోచనతోనే జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ డ్రామాలు ఆడారని దేవినేని ఉమ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో పోలవరంలో జరిగిన ప్రతిపనికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించిందని, జగన్ వచ్చాక ఎంతమేరపనులు జరిగితే ఎన్నికోట్లు ఇచ్చిందని ప్రశ్నించారు. పోలవరంలో కుంగింది గైడ్ బండ్ కాదని, జగన్ రెడ్డి పరువు ప్రతిష్టలు జారా యన్నారు. తండ్రి విగ్రహం పెట్టడానికి రూ.350 కోట్లు కేటాయించిన జగన్ రెడ్డి, నిర్వాసితులకు నాలుగేళ్ల లో రూ.3 కోట్లు కేటాయించలేదని విమర్శించారు. తన బతుకు, బండారం బయటపడుతుందనే జగన్ రెడ్డి పోలవరం చూడటానికి ఎవరినీ అనుమతించడంలేదన్నారు.నాలుగేళ్లలో పోలవరం సహా, రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన ప్రగతిని జగన్ రెడ్డి ప్రజలకు చెప్పగలరా? అని దేవినేని ఉమ ప్రశ్నించారు. ప్రధాని, కేంద్ర మంత్రుల్ని కలిశాక, ఢిల్లీలో మీడియాతో మాట్లాడటానికి జగన్ రెడ్డికి ఎందుకంత భయమన్నారు. పోలవరం డీపీఆర్-2ని 49 నెలలుగా కేంద్రంతో ఆమోదిం పచేయించుకోకుండా జగన్ రెడ్డి గడ్డిపీకుతున్నారా? అని నిలదీశారు. ఇసుక అమ్ముకోవడానికి ప్రాజెక్టులు, డ్యామ్‌లను గాలికివదిలేసిన దుర్మార్గుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. రూ.1500 కోట్లు తన మనుషులైన ఇరిగేషన్ కాంట్రాక్టర్లకు దోచిపెట్టి, ఆ సొమ్మును వచ్చేఎన్నికల్లో వినియోగించు కోవడానికి జగన్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారన్నారు. 4 ఏళ్లలో రాష్ట్రంలో ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తి చేసి, ఎకరాకు నీరివ్వని దద్దమ్మలు పోలవరాన్ని పూర్తిచేస్తారా? అంటూ ఎద్దేవా చేశారు. బుల్లెట్లు దించుతానన్న అనిల్ కుమార్ పోలవరం ప్రాజెక్టుపై కేంద్రమంత్రి వ్యాఖ్యలకు ఏం సమాధానం చెబుతార న్నారు. పులిచింతల డ్యామ్‌కు గేటు బిగించలేని సంబరాల రాంబాబుకు పోలవరంపై మాట్లాడే అర్హతలేదని దేవినేని ఉమ అన్నారు.

# దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చతుర్వేద హవనం

### టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి

**తిరుపతి, జులై 05**

దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలో తొలిసారిగా చతుర్వేద హవనం నిర్వహించామని టీటీడీ ఈఓ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. ఏడు రోజులపాటు జరిగిన చతుర్వేద హవనం బుధవారం మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈవో మీడియాతో మాట్లాడుతూ లోకకల్యాణం కోసం నిర్వహించిన ఈ హవనంలో 32 మంది రుత్వికులు ప్రతిరోజూ ఉదయం నాలుగు వేదాలను పారాయణం చేశారని చెప్పారు. సాయంత్రం వేళ ప్రముఖ పండితులతో ధార్మిక ప్రవచనాలు, ఎస్వీ సంగీత కళాశాల ఆధ్వర్యంలో చక్కటి సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించారని వివరించారు. తిరుపతి వాసులు విశేషంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పారు. చతుర్వేద హవనాన్ని చక్కగా నిర్వహించిన అధికారులకు, పండితులకు, రుత్వికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.
టీటీడీ జెఈవో సదా భార్గవి మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో చతుర్వేద హవనాన్ని తిరుపతిలో నిర్వహించినట్లు చెప్పారు. టీటీడీ ఉద్యోగులు, నగరవాసులతోపాటు ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ హవనాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షించి స్వామివారి కృపకు పాత్రులయ్యారని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి హవనాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

చతుర్వేద హవనం మార్గదర్శకులు చిర్రావూరి శ్రీరామశర్మ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వస్తి, శ్రద్ధ, మేధ, కీర్తి, ప్రజ్ఞాశక్తి అందించేందుకు హవనం నిర్వహించినట్లు చెప్పారు. ఐదు శాఖల్లోని వేదమంత్రాలతో దేవతల అనుగ్రహం కోసం హోమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఇలాంటి హవనాల వల్ల సకల లోకకళ్యాణం సిద్ధిస్తుందన్నారు.

# గిరిజన కూలీపై మూత్ర విసర్జన

## నిందితుడిపై కేసు నమోదు

**భోపాల్**

గిరిజన కూలీపై బహిరంగంగా మూత్ర విసర్జన చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్లోని సిధి జిల్లాలో పర్వేష్ శుక్లా అనే వ్యక్తి గిరిజన కూలీపై మూత్ర విసర్జన చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. వారం రోజుల క్రితం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో తాజాగా ముఖ్యమంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ దృష్టిలో పడడంతో నిందితుడిపై జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో తాజాగా నిందితుడు పర్వేష్ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.
నిందితుడు బీజేపీ ఎమ్మెల్యే కేదార్ శుక్లా ప్రతినిధి అని, అందుకే చర్యలు తీసుకోవడంలో వెనకాడుతున్నారంటూ నిన్న ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎమ్మెల్యేతో నిందితుడు కలిసి ఉన్న ఫొటోలను షేర్ చేశాయి. అయితే, కేదార్ శుక్లా ఈ ఆరోపణలను ఖండించారు. అతడు తనకు ప్రతినిధి కాదని, కాకపోతే అతడు తనకు తెలుసని చెప్పుకొచ్చారు. నిందితుడు పర్వేష్ తండ్రి రమాకాంత్ శుక్లా మాత్రం తన కుమారుడు ఎమ్మెల్యే కేదార్ ప్రతినిధేనని, అందుకే ఆయనను టార్గెట్ చేసుకున్నారని చెప్పడం గమనార్హం.

## మాజీ ఎంపీ హరిరామ జోగయ్య పై మంత్రి అమర్నాథ్ ఫైర్

**విశాఖపట్నం**

మాజీ ఎంపీ హరిరామ జోగయ్య పై మంత్రి అమర్నాథ్ ఫైర్ అయ్యారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ మెప్పుకో సమే జోగయ్య లేఖలు రాస్తు న్నారని, పవన్ కు మరొక ప్యాకేజీ స్టార్ ల జోగయ్య తయారయ్యారని ఏద్దేవా చేశారు.పెన్ను పట్టుకునే ఓపిక లేని జోగయ్య ఎవరో రాసిచ్చిన లేఖ మీద సంతకం పెడుతున్నారని, జోగయ్యనమ్మకద్రోహి, సీనియర్ ప్యాకేజీ స్టార్ అని, పిఆర్పి నుంచి బయటకు వచ్చి చిరంజీవి సీట్లు అమ్ము కున్నారంటూ విమర్శించారని దీనికి పవన్ కళ్యాణ్ ఏం సమా ధానం చెబుతారని అన్నారు.

## విషవాయువు లీక్‌కార్మికులకు అస్వస్థత

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం వావిలేటిపాడు వద్ద మున్నంగి సీఫుడ్స్ లో విషవాయువులు లీకై అక్కడే పనిచేస్తున్న 16 మంది ఒరిస్సాకి చెందిన కార్మికులు స్పృహ కోల్పోయారు. సీఫుడ్స్ లో ప్రాసెసింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.. దీంతో సంభందిత యాజమాన్యం చికిత్స కోసం కార్మికులను ఒంగోలు రిమ్స్ కి తరలించారు. ప్లాంట్ లో అమ్మోనియం గ్యాస్ లీక్ కావటంతో ఘటన జరిగినట్లు బావిస్తున్నారు. ఆస్పత్రిలో ప్రస్తుతం బాదితులకు చికిత్స అందిస్తున్నారు. బాదితులు అపస్మారక స్దితిలోకి వెళ్లటానికి అమ్మోనియా గ్యాస్ కారణమా.. లేక మరేదైనా కారణాలు ఉన్నాయా అని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు..

## జీఎస్టీ అధికారుల కిడ్నాప్..

**హైదరాబాద్**

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జీఎస్టీ సీనియర్ ఆఫీసర్ మణిశర్మ కిడ్నాప్ ఉదంతం కలకలం రేపింది. దిల్ షుఖ్ నగర్ లోని కృష్ణానగర్ లో ఫేక్ జీఎస్టీ నేపథ్యంలో ఒక వెల్డింగ్ షాప్ ను సీజ్ చేసేందుకు జీఎస్టీ ఆఫీసర్ మణిశర్మ,ఆనంద్ వెళ్లారు. షాప్ నిర్వాహకుడితో పాటు మరో నలుగురు .ఇన్నోవా కార్ లో అధికారి మణిశర్మ , ఆనంద్ లను కిడ్నాప్ చేసారు. కారులో అధికారుల ఐడెంటి కార్డులను లాక్కుని చింపివేసారు. తరువాత వారిని విడుదల చేయాలంటే ఐదు లక్షల రూపాయలను డిమాండ్ చేసారు. బాధితులు విషయాన్ని వారి ఉన్నతాధికారులకు తెలిపారు. వారు పోలీసులకు పిర్యాదు చేయండతో పోలీసులు రంగంలోకి దిగి వాహనాల చెకింగ్ ప్రారంభించారు. ఘటనాస్థలికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే కారును పట్టుకున్నారు. జీఎస్టీ అధికారులు ను రక్షించారు. అయితే ఇద్దరు అధికారులపై తీవ్రంగా దాడి జరిగినట్లు సమాచారం. నలుగురు నిందితులు దొరికారు. ప్రధాన నిందితుడు ఖయ్యూం పరారీలో వున్నాడు

## అందుకే.సోము వీర్రాజును తప్పించారు

### సీపీఐ రామకృష్ణ

మరికొద్ది నెలలలో ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆ పార్టీలోని అధ్యక్షులను మారుస్తూ కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు అధిష్టానం ఉద్వాసన పలికింది. ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరిని నియమిస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. ఈ విషయంపై తాజాగా సీపీఐ నేత రామకృష్ణ స్పందించారు. సోము వీర్రాజు పై అనేక ఆరోపణలు వచ్చాయని.. ఆయన వైసీపీకి అనుకూలంగా పనిచేశారనే భావన ఉందన్నారు. అందుకే ఆయనను తప్పించి పురందేశ్వరికి ఇచ్చారని అనుకుంటున్నారని చెప్పుకొచ్చారు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి పురందేశ్వరి కి ఇచ్చినా ఏపీలో బిజెపి బలం పెరగదని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డికి కేంద్ర పెద్దల సహకారం లేదని ఎవరైనా చెప్పగలరా..? అని రామకృష్ణ ప్రశ్నించారు.

# గ్రామ సచివాలయాలపై జాతీయ స్థాయి చర్చ

**విజయవాడ, జూలై 5 :**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. దేశంలో మరెక్కడ లేని విధంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పబ్లిక్ పాలసీ కోర్సుల్లో చర్చనీయాంశం అయ్యింది. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు, అసలైన సుపరిపాలన అందుతోందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. 2019 అక్టోబర్ 2నప్రారంభించిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు కావాల్సిన పౌర సేవలన్నింటిని వారి నివాసాలకు సమీపంలో అందే ఏర్పాటు చేసింది.ప్రతి గ్రామంలో, పట్టణాల్లో ప్రతి వార్డులో కొత్తగా కార్యాలయాలను ఏర్పాటు చేసి దాదాపు లక్షా 30వేలకు పైగా ఉద్యోగులతో సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సచివాలయాలకు అనుబంధంగా ప్రతి 50ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు. వారి ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.ఏపీలో అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థను ఇప్పటికే పలు రాష్ట్రాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించాయి. కేరళతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన బృందాలు సచివాలయాల పనితీరును పరిశీలించి తమ రాష్ట్రాల్లో వాటిని అమలు చేయడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాయి. పొరుగున ఉన్న తెలంగాణలో సైతం ప్రతి వార్డులో ఓ సెక్రటేరియట్ తరహా కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు సచివాలయాల ఏర్పాటుపై జాతీయ స్థాయిలో విస్తృత చర్చ జరుగుతున్నట్లు సమాచారం. దేశంలో పబ్లిక్ పాలసీ కోర్సుల్లో భాగంగా ఆలిండియా సర్వీస్ అధికారులకు, వృత్తి నిపుణులకు ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తుంటారు. ఈ కోర్సుల్లో భాగంగా పిఎంఓలో పనిచేసిన మాజీ ఎఐఏ అధికారి ఏపీలో అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థపై, అక్కడ చదువుతున్న వారితో చర్చాగోష్టిలో పాల్గొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామ, వార్డ్ సచివాలయం వ్యవస్థల మీద పలువురు అధికారులు లేవనెత్తిన సందేహాలపై ఆయన వివరణ ఇచ్చినట్లు సామాచం. గ్రామ సచివాలయ వ్యవస్థ సాధించినది ఏమిటి అనే విషయం మీద చర్చ సాగినట్లు తెలుస్తోంది. వినడానికి అందంగా, అద్భుతంగా, ప్రయోగాత్మకంగా, విజయవంతమైన విధానంగా ప్రచారం పొందినా, నాలుగేళ్లలో అది సుపరిపాలన, జవాబుదారీతనం విషయంలో గుణాత్మక ఫలితాలు నమోదు చేయలేదని స్పష్టం ఆయన తేల్చేశారట.లక్షన్నర ఉద్యోగాల కల్పన మినహా ప్రజలకు నేరుగా సేవలు అందించేలా స్వతంత్ర పాలన యంత్రాంగాన్ని నిర్మించడంలో ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం వ్యవస్థ విజయం సాధించలేదు అని అభిప్రాయపడ్డారు. పౌర సేవల విషయంలో ప్రచార ఆర్భాటాల కంటే ప్రజలకు నిజమైన సేవలు ఎంతమేరకు అందుతున్నాయనే మదింపు నిజాయితీ చేయాలని పిఎంఓలో సలహాదారుగా పని చేసిన సదరు అధికారి అభిప్రాయపడ్డారు. మహాత్మ గ్రామిణ ఉపాధి హామీ పథకానికి కార్యదర్శిగా సైతం పనిచేసిన ఆ అధికారి రాజకీయ ప్రేరేపిత ఉద్దేశాలకు అతీతంగా గ్రామ స్వరాజ్యం రావాల్సి ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఈ చర్చలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. అన్నింటికంటే ముఖ?యంగా సచివాలయ వ్యవస్థల ఏర్పాటుతో ప్రజల దైనందిన జీవితంలో వచ్చిన గుణాత్మక మార్పు ఏమిటి , వాటి ఉపయోగాలు, ప్రభుత్వాల సేవల్లో ఎలాంటి అవరోధాలు లేకుండా నేరుగా అన్ని విభాగాల నుంచి పౌర సేవలు అందించడంలో ఎంత మేరకు సఫలం అవుతున్నాయనేది తేలాల్సి ఉందని ఆ అధికారి మే 7న జరిగిన చర్చలో పేర్కొన్నారు. దీనిపై ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన అధికారుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు సమాచారం.

# గ్రామీణ ప్రాంతంలో పుట్టి భారత క్రికెట్ జట్టుకు ఎంపికైన అమ్మాయి

**అనంతపురం, జూలై 5 :**

మనదేశంలో క్రికెట్‌కి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఇక ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే రెప్ప వాల్చకుండా క్రికెట్ మ్యాచ్‌లు చూడటంలో మునిగిపోతారు క్రికెట్ అభిమానులు. అయితే ఎవరైన క్రికెటర్ కావాలనుకుంటే మాత్రం ఆ స్థాయికి వెళ్లడం మాములు విషయం కాదు. క్రికెటర్ అవ్వాలని చాలామంది యువకులు ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ అందులో కొందరికి మాత్రమే అవకాశాలు వస్తాయి. ఇక కొంతమంది అమ్మాయిలు కూడా భారత జట్టులో చోటు సంపాదించుకునేందుకు శ్రమిస్తారు. కానీ ఓ క్రికెటర్ కావాలంటే మాత్రం చాలా ఖర్చుతో కూడుకున్న విషయం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే ఓ క్రికెటర్ అవ్వాలంటే వారు బాగా డబ్బున్నవారై ఉండాలి. ఇలాంటి వారికే ఎక్కువగా అవకాశాలు ఉంటాయి. అందుకే చాలా మంది భారత జట్టుకి ఎంపిక కావడం చాలా కష్టమైన విషయం అని చెబుతారు. అయితే గ్రామీణ



ప్రాంతంలో పుట్టి తాటి మట్టలతో చిన్నప్పుడు క్రికెట్ ఆడిన ఓ అమ్మాయి ఏకంగా భారత మహిళల సీనియర్ జట్టుకు ఎంపిక అయ్యింది. ఆమె పేరే అనుష. చిన్నప్పుడు తాటిమట్టలతో క్రికెట్ ఆడిన ఈ అమ్మాయి నేడు అంతర్జాతీయ క్రికెటర్‌గా అరంగేట్రం చేసింది.వివరాల్లోకి వెళ్తే అనుష స్వస్థలం అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామం. ఈమె తల్లిదండ్రులు మల్లిరెడ్డి, లక్ష్మీదేవి. తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అనుషకు చిన్నప్పటి నుంచే క్రికెట్ ఆటపై ఆసక్తి ఉండేది.మారుమూల గ్రామంలో పుట్టిన ఈమెకు సరైన వసతులు లేనప్పటికీ కూడా తన తల్లిదండ్రులు కోచ్‌ల సహాయంతో క్రికెట్ నేర్చుకుంది. అనంతపురం ఆర్డీటీలో క్రికెట్ శిక్షణ తీసుకుంది పట్టుదలతో కృషి చేసి జిల్లాస్థాయి క్రికెట్‌లో తన సత్తా చాటింది. స్పిన్ బౌలింగ్, బ్యాటింగ్‌లో మెరిపిస్తూ సెలక్టర్ల దృష్టిలో పడింది.చివరికి భారత మహిళల సీనియర్ జట్టుకు ఎంపిక అయ్యింది. అంతర్జాతీయ మహిళా క్రికెట్ కు అనంతపురం రైతు బిడ్డ ఎంపిక కావడం పట్ల ఆమె తల్లిదండ్రులు, జిల్లా వాసులు, క్రికెట్ కోచ్?లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.2019లో వచ్చిన "కౌసల్యకృష్ణమూర్తి" సినిమాలో.. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ గ్రామీణ ప్రాంతం నుంచి క్రికెటర్ అయినట్లు.. అనూష కూడా అంతర్జాతీయ క్రికెట్ లో ఆడేందుకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం. జులై 9న బంగ్లాదేశ్?తో జరిగే 3వన్డేలు, 3 టీ20 మ్యాచ్?లలో ఆడనుంది అనూష. ఇక జులై 6న మహిళా జట్టుతో కలిసి ఆమె బంగ్లాదేశ్‌కు పయనం కానుంది.

# కుత్బుల్లాపూర్ ప్రభుత్వ భూ దందా....

**హైదరాబాద్, జూలై 5 :**

తిల పాపం తలా పిడికెడు అన్నట్లు ఉంది కుత్బుల్లాపూర్ ప్రభుత్వ భూ దందా వ్యవహారం. ఒకప్పుడు ప్రభుత్వ భూములు ఎవరైనా కబ్జాకు ఉపక్రమిస్తే ప్రతిపక్షంలో ఉండే అన్ని పార్టీలు కలిసికట్టుగా వాటిపై పోరాటం చేసి కబ్జా నుంచి కాపాడే యత్నాలు జరిగేవి. ఆక్రమణ విషయం తెలియగానే తొలుత ఖండన మొదలుకొని సంబంధిత అధికారులకు వినతి పత్రాలు, అవసరమైతే ధర్నాలు రాస్తారోకాలు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు సంయుక్తంగా పోరాడేవారు. కానీ ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. వేలకోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న అధికార యంత్రాంగంతో పాటు ప్రతిపక్షాల నేతలు కూడా చూసి చూడనట్లు వ్యవహారించడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి.నియోజకవర్గంలో ఉన్న నిజాంపేట్, గాజుల రామారం, దుండిగల్, పేట్ బషీరాబాద్ తదితర ప్రాంతాల్లో వందల ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఒక్క గాజులరామారం రెవెన్యూ రికార్డుల ప్రకారం 423 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఇలా నియోజక వర్గంలో వందల ఎకరాలు సర్కారీ స్థలాలు ఉన్నాయి. వీటిలో కొన్నింటిని పరిశ్రమల శాఖకు, మరి కొన్నింటిని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించారు. అయినా ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయి. దాదాపు రూ. 10 వేల కోట్ల విలువైన భూములు మాయమవుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మేడ్చల్ జిల్లాలోని కబ్జా విషయంలో టాప్‌లో ఉన్నట్టు చెప్పవచ్చుఅత్యంత విలువచేసే ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ప్రధాన ప్రతిపక్షాలుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్, టిడిపి నేతలు ఎవరు కూడా వీటి విషయమై కనీసం మాట్లాడక పోవడం శోచనీయం. భవిష్యత్తులో ప్రజా అవసరాల కోసం ఉపయోగపడే ఈ భూములు క్రమంగా కోల్పోతున్నప్పటికీ అటు ప్రభుత్వానికి కానీ, ఇటు ప్రతిపక్షాలకు గాని ఏమాత్రం పట్టడం లేదు.నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ తరపున బరిలోకి దిగనున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న సొంటి రెడ్డి పున్నారెడ్డి, కొలాను హన్మంత్ రెడ్డి, భూపతి రెడ్డిలు, కుత్బుల్లాపూర్‌లో ఒకప్పుడు చక్రం తిప్పిన ప్రస్తుత టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌లు ఇలా ఎవరు కూడా కబ్జాల అంశంపై నోరు మెదపడం లేదు. మీరందరూ కేవలం బస్తీలలో కాలనీలలో పర్యటనలు చేస్తూ సభలు నిర్వహిస్తూ గడుపుతున్నారు తప్ప ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో పోరాటం లేదనే టాక్ ఉంది.స్థానికులకు ఎటువంటి చిన్న సమస్య వచ్చినా వాటిని పరిష్కరించాల్సిందిగా వామ పక్ష నాయకులు రోడ్డెక్కి మరి పోరాటాలు ఉద్యమాలు చేసేవారు. ప్రస్తుతం నియోజవర్గంలో ఉన్న నాయకుల్లో కూన శ్రీశైలం గౌడ్, కాసాని జ్ఞానేశ్వర్లు అప్పట్లో ఈ తరహా పోరాటాలు చేసిన వారు. కానీ ప్రస్తుతం ఒక నాయకుడు కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న భూ కబ్జాలపై కనీసం ప్రశ్నించడానికి వెనకడుగు వేస్తున్నారు. నియోజక వర్గంలో జరుగుతున్న భూ అక్రమాలపై అడపాదడపా రాష్ట్ర అధ్యక్ష స్థాయిలో ఉన్న బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు మాట్లాడుతున్నప్పటికీ వారి స్ఫూర్తితో ఇక్కడివారు కనీసం అడుగులు వేయటం లేదు. ఇక్కడ జరిగే భూకబ్జాలపై వీరికి కూడా భాగస్వామ్యం ఉన్నదా..? లేదా ప్రశ్నిస్తే వారి వారి ముసుగులు బయటపడతాయా అనే భయంతో సైలెంట్ అయ్యారా అనే అనుమానాలున్నాయి.అయితే కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జరుగుతున్న భూకబ్జాల విషయంపై ప్రశ్నించే వాళ్లలో ఇద్దరు వ్యక్తులు మాత్రం కనిపిస్తున్నారు. ఒకరు ఆకుల సతీష్, మరొకరు జయశంకర్ గౌడ్. వీరిద్దరు కూడా బిజెపి పార్టీకి చెందిన నాయకులే. ఆకుల సతీష్ నిజాంపేట్ కార్పొరేషన్‌లో జరుగుతున్న భూకబ్జాలు, ప్రజా సమస్యలపై నిత్యం అధికారులకు ఫిర్యాదు చేస్తూ పోరాటాలు చేస్తున్నారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న భూకబ్జాలపై నల్ల జయశంకర్ గౌడ్ ఎప్పటికప్పుడు పూర్తి వివరాలతో సోషల్ మీడియా వేదికగా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు.ఈ అంశంపై నల్ల జయశంకర్ గౌడ్‌కి బెదిరింపులు సైతం వచ్చాయి. జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసిన కనీసం కేసు నమోదు చేయలేదని జయశంకర్ గౌడ్ చెబుతున్నారు. వీరు చేస్తున్న పోరాటాలపై కనీసం బిజెపికి చెందిన నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మల్లారెడ్డిలు మద్దతుగా నిలువకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు హరీష్ రెడ్డి జయశంకర్ గౌడ్ గతంలో మద్దతు తెలిపి, ఆ తర్వాత పోరాటాన్ని కొనసాగించలేక పోయారు

# ఆసుపత్రి ముందు మృతదేహంతో బంధవుల అందోళన

**పల్నాడు**

వినుకొండ పట్టణం నరసరావుపేట రోడ్డులోని పెట్రోలు బంకు వెనుక ఉన్న తిరుమల నర్సింగ్ హోమ్ (ఆసుపత్రి) యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా గర్భిణి మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ముందు మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన గర్భవతి కర్రా అనుషా ని వైద్య చికిత్స నిమిత్తం తిరుమల ఆసుపత్రికి తీసుకురాగ ప్రధమ చికిత్స నిర్వహించి గుంటూరు ఆసుపత్రికి తీసుకు వెళ్ళమన్నారని వారు చెప్పినట్లు గుంటూరు తీసుకు వెలుతుండగా మార్గమధ్యలో అనుషా మృతి చెందిందని, తిరుమల నర్సింగ్ హోమ్ వారి నిర్లక్ష్యం వల్లనే అనుషా మృతి చెందిందంటూ ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయాలని, బాద్యులపై కేసు నమోదు చేయాలని కుటుంబ సభ్యులు,బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అభయారణ్యంలో ఏకో టూరిజం ఏర్పాటుకు చర్యలు

**బద్వేలు**

బద్వేల్ కు సమీపంలోని లంక మల్ల అభయారణ్యంలో ఎకో టూరిజం ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు లంక మల్లేశ్వర స్వామి గుడి పరిసరాల్లో ఏకో టూరిజం ఏర్పాటుకు తల సేకరణ చేయాలని రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ మధుసూదన్ రెడ్డి జిల్లా జిల్లా ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా రెడ్డి బావి బేస్ క్యాంపును ఆయన పరిశీలించారు ఎర్రచందనం పరిరక్షణపై ఆరా తీశారు సిబ్బంది చేపట్టవలసిన చర్యలపై ఆయన తగు సూచనలు చేశారు కొండూరు అటవీ పరిధిలోని శ్రీ లంక మల్లేశ్వర స్వామి గుడిని ఆయన సందర్శించారు అక్కడ వృక్ష సంపద చెట్లను వాతావరణం అక్కడి పరిస్థితులను ఆయన పరిశీలించారు అనంతరం ఎకో టూరిజం ఏర్పాటు కోసం



అవసరమైన స్థలాలను ఆయన పరిశీలించారు చేపట్టవలసిన పనులపై ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు జిల్లా అటవీశాఖ అధికారి సందీప్ రెడ్డి జిల్లా సామాజిక అటవీశాఖ అధికారి నాగార్జున రెడ్డి ప్రొద్దుటూరు సబ్ డివిజన్ అధికారి దివాకర్ బద్వేలు సిద్ధవటం ప్రొద్దుటూరు ఒంటిమిట్ట అటవీశాఖ అధికారులువెంకట శేషయ్య కళావతి హేమాంజలి ప్రణీత సెక్షన్ అధికారులు బీటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# 300 కేజీల గంజాయి పట్టివేత

**శ్రీశైలం**

శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో గంజాయి అమ్మకాలను సుండిపెంట పోలీసులు పట్టుకున్నారు, సుండిపెంట గ్రామంలోని లంబాడి కాలనిలో అక్రమంగా కొందరు గంజాయిని అమ్ముతున్నారని పోలీసులకు పక్క సమాచారంతో లంబాడి కాలనిలోని పలువురి ఇళ్లలో సోదాలు నిర్వహించారు ఈ సోదాలలో కొందరి ఇళ్లలో సుమారు 3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు ఇటీవల కాలంలో శ్రీశైలం,సుండిపెంటలో యదేచ్ఛగా గంజాయి అమ్మకాలు జరుగుతున్న విషయాన్ని గమనించిన పోలీసులు గంజాయి అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించి ఈరోజు సుండిపెంట గ్రామంలోని లంబాడి కాలనీలో గంజాయిని పట్టుకొని 9 మందిని సుండిపెంట పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ దివాకరరెడ్డి తెలిపారు

# జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారం

**మండల స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్**

**తుగ్గలి**

జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన వారు నష్టపోకూడదన్న సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ తెలియజేశారు.బుధవారం రోజున మండల పరిధిలోని చెన్నంపల్లి పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు.బుధవారం చెన్నంపల్లి, మారేళ్ల గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నంపల్లిలో వైసీపీ నేతలు రంజాన్ రంగనాథ్ రెడ్డి,సుంకన్నలు మరియు మారేళ్ల లో సుధాకర్ రెడ్డి,లింగన్నలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాల కోసం అధికారులు జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరిగిన ఫలితం ఉండేది కాదని వారు తెలిపారు.అయితే నేడు ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు.అనంతరం పలువురికి ఉచితంగా వివిధ ధ్రువీకరణ పత్రాలను ఆయన అధికారులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మారేళ్లలో పంచాయతీ కార్యదర్శి అంకాలప్ప, వి.ఆర్.ఓ నాగలక్ష్మి,చెన్నంపల్లి నందు పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్,వీఆర్వోలు,వైసిపి నాయకులు రంజాన్, రంగనాథ రెడ్డి,సుంకన్న,మారేళ్ల సుధాకర్ రెడ్డి, లింగన్న, హనుమంత్ రెడ్డి,సవాసి,వెంకటయ్య, సుధాకర్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మరోసారి సీఎం

**ఏలూరు, జూలై 5 :**

ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైసీపీ ప్రభుత్వమే వస్తుందని.. జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపడతారని సినీ నటుడు సుమన్ చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేయడమే అందుకు కారణమని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పుల్లేటికుర్రులో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు, తమ అభిమానులు తెలిపిన అభిప్రాయాల మేరకు మరోసారి వైసీపీనే అధికారంలోకి వస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను పట్టించుకోలేదని.. వైసీపీ ప్రభుత్వంలోనే సముచిత న్యాయం జరిగిందని ఆ వర్గాల వారు చెప్తున్నారని తెలిపారు. నవ□రత్న పథకాలను 95 శాతం అమలు చేసి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారని



కొనియాడారు.గతంలోనూ సీఎం జగన్‌పై సుమన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతకుముందు జగన్ ముందస్తు బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నప్పుడు.. తండ్రికి తగ్గ తనయుడు అంటూ జగన్‌పై పొగడ్తల వర్షం కురిపించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ చాలామంది సీఎంల పనితీరుని చూశానని.. కానీ సంక్షేమ పథకాలు అమలులో జగన్ తన తండ్రి వైఎస్‌ని మించిపోయారంటూ కొనియాడారు. చూస్తుంటే.. సుమన్ త్వరలోనే వైసీపీ తీర్థం పుచ్చుకోవచ్చన్న ప్రచారాలు రాజకీయ వర్గాల్లో ఊపందుకున్నాయి

## ఏబీవీపీ బంద్ ప్రశాంతం

**ఒంగోలు**

రాష్ట్రవ్యాప్త పిలుపు లో భాగం గా ప్రకాశం జిల్లా మార్కాపురం లో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్కూల్స్ బంద్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలను ఏబీవీపీ కార్యకర్తలు పిల్లలను బయటకు పంపించారు..కార్పొరేట్ స్కూల్స్ లో పుస్తకాల విక్రయాలను నియంత్రనీచాలని స్టూడెంట్ నాయకులు కోరారు...విద్యార్థులకు స్కూల్ బుక్స్ యూనిఫామ్ స్ సకాలం లో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పాలకొల్లులో జగనన్న అమ్మ ఒడి

**పాలకొల్లు**

పాలకొల్లు మండలం లంకల కోడేరు జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న అమ్మఒడి నాలుగో విడత మండల స్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల లో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి జగన్ అందించారని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను 90% నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. ప్రతి పేదవాడి పిల్లలు విద్యను అభ్యసించి అభివృద్ధికి దోహదపడాలనే ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. విద్యా విధంలో మార్పు కోసం విద్యా దేవన పాఠశాలలు నాడు నేడు, అమ్మబడి పథకాల ద్వారా 66 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు , చిట్టూరి కనకమహాలక్ష్మి ఏడుకొండలు, డిటిడిసి బాబు అధికారులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రఘునందన్ రావు అరెస్టు

**రంగారెడ్డి**

దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి గజ్వేల్ కు వెళు న్న సమయంలో హకీంపేట వద్ద ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. అక్కడి నుంచి ఆల్వాల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే గజ్వేల్ లో ఉన్న శివాజీ విగ్రహం వద్ద ఒక వ్యక్తి మూత్రవిసర్జన చేయడం కలకలం రేపింది. మూత్ర విసర్జన చేసిన వ్యక్తిని అక్కడున్న స్థానికులు అతనిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా ర్యాలీలో పాల్గొన్న ఇద్దరిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో సందీప్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యారు. ఈ ఘటనతో గజ్వేల్ ఒక్కసారిగా భగ్గుమంది. దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ ఆందోళన చేపట్టింది. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాలో కూడా తప్పుడు ప్రచారం చేయవద్దని సూచించారు. ఈ నేపథ్యంలో గజ్వేల్ కు వెళ్తున్న రఘునందన్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే రఘునందన్ కు బీజేపీ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఫోన్ చేసి మాట్లాడారు. మరోవైపు ఈటల మీడియాతో మాట్లాడుతూ రఘునందన్ ను అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## రంగాను హత్యచేసిన చంద్రబాబు

**పల్నాడు**

పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు పాల్గోన్నారు. వంగవీటి స్ఫూర్తి తో రాజకీయాల్లో వచ్చాము గెలిచామని,వంగవీటి మోహన రంగా ను తెలుగుదేశం పార్టీ యన్టీఆర్ హయాంలో చంద్రబాబు కలిసి హత్య చేశారని ఆరోపించారు.నిరాహార దీక్ష చేస్తున్న తెల్లవారుజామున రంగాపై రెక్కి నిర్వహించి హత్య చేశారని,రంగా హత్య తర్వాత కాపుల్లో చైతన్యం ఆరోజు కాంగ్రెస్ పార్టీలో శాసన సభ్యునిగా రేపల్లె లో గెలిచానని అన్నారు.రాజకీయాల్లో వంగవీటి హత్య తో టీడీపీ పతనమే ధేయం గా పని చేశామని,రాజశేఖర్ రెడ్డి మరణం తో జగన్ తో నడిచామని అన్నారు

## అంగన్వాడీ వర్కర్ల అపరిస్కృత సమస్యలను పరిష్కరించండి

**ఎమ్మిగనూరు**

అంగన్వాడి వర్కర్ల అపరిస్కృతి సమస్యను పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు బి గోవర్ధనమ్మ ఎస్ నాగలక్ష్మి సిఐటియు డివిజన్ కార్యదర్శి బి రాముడు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 10 ,11వ తేదీల్లో ధర్నా చౌక్ వద్ద 36 గంటల పాటు నిర్వహించు ధర్నాలు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు దాటినప్పటికీ ఐసిడిఎస్ పథకానికి కేంద్రంలో కావాల్సిన నిధులు కేటాయించడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీసం 26,000 అందించాలని, బాలింతలకు పిల్లలకు పెంచాలని, అంగన్వాడీలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు మల్లేశ్వరి నీరజ శైలజ సుమిత్ర భారతి అరుణ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడికే ద్రోహం...

**చెన్నై, జూలై 5 :**

స్నేహితులు ఎంత కలిసికట్టుగా ఉంటారో, కుటుంబ సభ్యుల్ని సైతం అలాగే ఆదరిస్తారు. ఇరువురి ఫ్యామిలీ మెంబర్స్‌ని అభిమానిస్తారు. కానీ.. కొందరు మాత్రం దారి తప్పి, తప్పుడు పనులకు పాల్పడుతుంటారు. ఇప్పుడు ఓ ఫ్రెండ్ కూడా అలాంటి తప్పే చేశాడు. తన స్నేహితుడి అత్తతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ వ్యవహారం గ్రామ పంచాయితీ దాకా వెళ్లడంతో, పరిస్థితి చెయ్యి దాటేసింది. నమ్మిన స్నేహితుడే పాడు పని చేయడంతో తట్టుకోలేక.. అతడ్ని కిరాతకంగా హతమార్చాడు. ఈ ఘటన తమిళనాడులో చోటు చేసుకుంది. ఆ వివరాల్లోకి వెళ్తే..నామక్కల్ జిల్లా వెలగౌండం పట్టిలోని అక్కలంపట్టి అరుంధతీ కాలనీకి చెందిన శీను (23), ప్రవీణ్‌కుమార్ (21) మంచి స్నేహితులు. వీరి మధ్య ఎంత సాన్నిహిత్యం ఉందంటే.. ఒకరి ఇంటికి మరొకరు వెళ్తారు. తమ సొంత పిల్లాల్లానే ఇరువురి కుటుంబ సభ్యులు చూసుకుంటారు. అయితే.. శీను మాత్రం దారి తప్పాడు. ప్రవీణ్ కుమార్ అత్త అయిన మీనా (మేనమామ సత్య భార్య)తో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. కొన్నాళ్లు శీను, మీనా గుట్టుగా తమ రాసలీలలు కొనసాగించారు. అయితే.. ఓరోజు వీళ్లిద్దరు మీనా భర్త సత్యకు అడ్డంగా దొరికిపోయారు. దాంతో కోపాద్రిక్తుడైన సత్య.. భార్యని మందలించాడు. అలాగే.. మరోసారి తమ ఇంటి వద్దకు రావొద్దని వార్నింగ్ ఇచ్చాడు. అయినా.. ఆ ఇద్దరిలో మార్పు రాలేదు. దీంతో.. ఈ వ్యవహారం పంచాయితీ దాకా వెళ్లింది. ఆ పంచాయితీలో.. మీనా, శీను కలవకూడదని పెద్దలు తీర్పునిచ్చారు.అయితే.. ప్రవీణ్ కుమార్ మాత్రం శీనుపై పగ పెంచుకున్నాడు. అతడు చేసిన పని వల్ల తన మేనమామకు, అత్తకు చెడ్డ పేరు వచ్చిందని.. శీనును చంపాలని నిర్ణయించుకున్నాడు. ప్లాన్ ప్రకారం.. సోమవారం రాత్రి శీను ఇంటికి వెళ్లి, బయట నిద్రిస్తున్న అతనిపై కత్తితో దాడి చేశాడు. శీను మెడ, ఛాతి, తొడలపై కత్తితో పొడిచి.. కిరాతకంగా హతమార్చాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. శీను అరుపులు విని స్థానికులు అక్కడికి చేరుకున్నారు కానీ, అప్పటికే అతడు మృతి చెందాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. హత్య చేసి పారిపోయిన ప్రవీణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## మూడు వర్గాలుగా విడిపోయి తెలంగాణ బీజేపీ

**రెండు వర్గాలు సోషల్ మీడియా వార్..**

**మూడో వర్గం మాత్రం సైలెంట్లో...**

**హైదరాబాద్ జూలై 5**

తెలంగాణ బీజేపీ రెండు వర్గాలుగా విడిపోయి మరీ సోషల్ వార్ నిర్వహిస్తోంది. నిజానికి తెలంగాణలో ప్రస్తుతం మూడు వర్గాలు ఉన్నాయి. వాటిలో రెండు వర్గాలు సోషల్ మీడియా వేదికగా వార్ జరుపుతున్నాయి. మూడో వర్గం మాత్రం సైలెంట్. సోషల్ మీడియాలో ఎవరికి వారే పోస్టులు పెడుతున్నారు. మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కు మద్దతుగా బీజేపీ క్యాడర్ పోస్టులు పెడుతోంది. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించటాన్ని ఈ వర్గం తప్పు పడుతోంది. ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ పదవి రావటంతో.. సోషల్ మీడియాలో ఈటల వర్గం సంబరాలు చేసుకుంటోంది. కేంద్ర మంత్రి, ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వర్గం మాత్రం సైలెంట్‌గా ఉంది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు తర్వాత తెలంగాణ బీజేపీలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి.బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ఆ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నానన్నారు. “బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కి అభినందనలు. అనుభవజ్ఞులైన, సమర్థులైన మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను” అని బండి సంజయ్ తెలిపారు.

## పోడు,అసైన్డ్ భూములకూ పంట రుణాలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ**


**జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో పట్టాలు పొందిన పోడు భూములు, ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్ రైతాంగానికి పంట రుణాలు కల్పించాలని కోరుతూ బుధవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కులేఖ రాశారు.. రాష్ట్రంలో ప్రభుత్వపరంగా యాజమాన్యకు హక్కులు కల్పించే పోడు భూములు ఇతర ప్రభుత్వ ఆ సెండ్ ల్యాండ్ కు సంబంధించి, ఇతర సాధారణ పట్టా యాజమాన్యపు హక్కులు కలిగి ఉన్న వారికి కల్పించే సౌకర్యాలు అన్నీ కూడా కల్పించడం జరుగుతుందని, స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభ వేదికగా ప్రకటించినప్పటికీ రాష్ట్రంలో గతంలో 2008- 2009 లో పంపిణీ చేయబడ్డ పోడు భూములకు సంబంధించి లేక ఉమ్మడి రాష్ట్రంలో అసైన్మెంట్ చేయబడిన ప్రభుత్వ రెవెన్యూ భూములకు సంబంధించి ధరణి పట్టాదారు పాసుబుక్ జారీ చేయబడినప్పటికీ రైతుబంధు ఆర్థిక సహాయం కల్పించ బడుతున్నప్పటికీ కేడిసిసిబి సహకార బ్యాంకులలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇతర బ్యాంకులలో కూడా పంట రుణాలు ఇతర రుణాలు కల్పించలేకపోవుటతో రాష్ట్రంలోని దళిత ప్రధానంగా బలహీన వర్గాలు గిరిజన కుటుంబాలు పెట్టుబడులు సమకూర్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన, ఇట్టి అంశంపై గతంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినప్పటికీ ఏ విధమైన ఫలితం లభించకపోవుటతో ప్రత్యేకించి బీర్పూర్ రెవెన్యూ మండల్లో ప్రభుత్వ భూములు పట్టాలు పొందిన నిరుపేద వర్గాల రుణ సదుపాయం పొందుటలో ముఖ్యంగా కేడిసిసిబి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో నుండి ఇబ్బందులు కొనసాగుతున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని కోడు పట్టాలు పొందిన వారికి లేక ప్రభుత్వ అసైన్డ్ భూముల పట్టాలు పొందిన వారికి పంట రుణాల కల్పనలో ఉన్నటువంటి ఇబ్బందులను తొలగించి నిరుపేద వర్గాలకు వ్యవసాయ పెట్టుబడులకు కావలసిన పంట రుణాలు కల్పించబడే విధంగా చర్యలు చేపట్టగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ వ్రాసిన లేఖలో ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

## ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ఏపి సిఎం జగన్‌ను కలిసిన ఆర్ కృష్ణయ్య

**న్యూ ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్ పోర్ట్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖలో జరగనున్న జులై 16 విశాఖ బీసీ గర్జన కార్యక్రమం వివరాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. ఈ సభకు మాజీ బీసీ కమిషన్ సభ్యులు స్వర్గీయ శ్రీ పక్కి దివాకర్ సభా వేదిక నామకరణం చేసినట్టుగా ముఖ్యమంత్రి వైఎస్



జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. పార్టీ తరపున ప్రతినిధులు పంపవలసిందిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కర్రి వేణుమాధవ్ విజ్ఞప్తి చేయగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారితో మాట్లాడవలసిందిగా సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలపై గొంగళిపురుగులు

**హైదరాబాద్, జూలై 5 :**

ప్రభుత్వ పాఠశాలపై గొంగళిపురుగులు దండెత్తాయి. పాఠశాల గోడలు, చుట్టూ ఉన్న చెట్లు అన్నీ గొంగళిపురుగులతో నిండిపోయాయి. దీంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విద్యార్థులు పాఠశాలకు రావాలంటే భయపడుతున్నారు. చివరకు దిక్కుతోచని స్థితిలో ఉపాధ్యాయులు పాఠశాలకు సెలకు ప్రకటించారు. ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలోని మర్రిగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఈ విచిత్ర సమస్య తలెత్తింది. ఈ ప్రభుత్వ పాఠశాలలోపల, ఆవరణ మొత్తం గొంగళి పురుగులు తిష్టవేశాయి. పెద్దసంఖ్యలో పురుగులు పాఠశాలలోకి ప్రవేశించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బెంబేలెత్తిపోతున్నారు.పాఠశాల ఆవరణలోని చెట్లు, బిల్డింగ్ మొత్తం గొంగళిపురుగులు తిరుగుతున్నాయి. ఆ పురుగులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిపై పడుతుండటంతో ఒంటిపై దద్దుర్లు ఏర్పడి దురద, మంటతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాంతో స్కూలుకి రావాలంటేనే భయపడుతున్నారు విద్యార్థులు. వెంటనే గొంగళిపురుల నివారణకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.స్కూల్ పరిసరాల్లోని చెట్లు, బిల్డింగ్‌లు మొత్తం గొంగళి పురుగులు చుట్టుముట్టడంతో ఉపాధ్యాయులు, అధికారులు అయోమయంలో ఉన్నారు. అయితే, విద్యార్థులకు చర్మ సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయని.. దీంతో పాఠశాలలో అడుగుపెట్టాలంటేనే వణికిపోతున్నారని పేర్కొంటున్నారు.

# భయం రక్తంలో లేదు

**నెల్లూరు, జూలై 5 :**



తనకు భయమనేదే లేదని, చర్చలకే కాదు యుద్ధానికైనా వస్తానని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఛాలెంజ్ చేశారు. నెల్లూరు సిటీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో వ్యాపారుల నుంచి ఎవరు డబ్బులు వసూలు చేశారో అందరికీ తెలుసన్నారు. టీడీపీ సమావేశంలో వేదికపై ఉన్న నేతలే అక్రమాలు చేశారని ఆరోపించారు. వైసీపీ నుంచి టిడిపిలో చేరుగానే.. వారు పునీతులయ్యారా? అని ప్రశ్నించారు. పెన్నా బ్యారేజ్ తానే పూర్తి చేశానని చెప్పారు. 2024 ఎన్నికల్లో తనతో పోటీ చేయాలని సవాల్ విసిరానని, తాను ఓడిపోతే రాజకీయాలు వదిలేస్తానని కూడా స్పష్టం చేశానని, అయినా స్పందించడం లేదని చెప్పారు. నెల్లూరు జిల్లాలో ప్రవేశించినప్పటి నుంచి, తన పేరు స్మరిస్తున్నారని కౌంటర్ వేశారు. తన దెబ్బకు భయపడే.. నారాయణని నెల్లూరు ఇంచార్జ్‌గా రాత్రికి రాత్రే ప్రకటించారని అన్నారు.తాను నారా లోకేష్‌తో చర్చకు సిద్ధంగా ఉన్నానని.. ఏ సమయమిచ్చినా, అరగంటలో అక్కడికి వచ్చేస్తానని అనిల్ కుమార్ సవాల్ విసిరారు. ధైర్యం ఉంటే రావాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మారుస్తోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారని, అయితే గంజాయి కేసుల్లో టీడీపీ నేతలే ఎక్కువగా అరెస్ట్ అవుతున్నారని చెప్పారు. తన మీద సిట్‌తో పాటు సీబీఐ విచారణ వేసుకున్నా తాను సిద్ధమేనన్నారు. తనని ఓడించే సత్తా, శక్తి ఉంటే.. తనపై పోటీకి రావాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో బెట్టింగ్ కేసులు పెట్టారని, కానీ తనపై కేసులు పెట్టలేదని, కేసులో ఉన్న శాసనసభ్యుడు ఎక్కడున్నాడో, ఏ పార్టీలో ఉన్నాడో చూసుకోవాలన్నారు. లోకేష్ పక్కనున్న ఎమ్మెల్యే అమ్ముడుపోయారని ఆరోపించారు. జగన్ వల్లే తాను రెండుసార్లు ఎమ్మెల్యే, మంత్రి అయ్యానన్నారు. జగన్ ఏం చెప్పినా చేయడానికి సిద్ధమని, తనని ఏమైనా అనడానికి ఒక్క జగన్‌కి మాత్రమే హక్కు ఉందని, కానీ ఆయన తనని ఎప్పుడూ ఏమీ అనలేదని చెప్పుకొచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో వెట్టిచాకిరి

**కర్నూలు**

పుస్తకాలు పట్టుకోవాల్సిన చేతులతో చీపురు పట్టిస్తున్నారు. పోనీ ఇదేదో బడిలో జరిగిందనుకుంటే కాదు కాదు..స్వయాన ఓ ప్రభుత్వ పాటశాల టీచర్ ఇంట్లో. విద్యార్థులతో చెట్ల కుంపట్లుఎత్తించటం కసువు కొట్టించటం లాంటి పనులు చేయిస్తున్నారు. ఇలానే ఇంటి పనులు చేయిస్తూ పోతే ×విద్యార్థులు బాల కార్మికులుగా మారే అవకాశం మెండుగా ఉంది. దీంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న ప్రభుత్వ సంకల్పం నీరుగారే అవకాశం ఉంది. వ్విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయిస్తున్న అధ్యాపకురాలుపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై ఉన్నత అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తే మరో పది మంది ఇట్టే ప్రవర్తించే అవకాశం ఉంది. ఈ ఘటన పట్టణంలోని హెచ్.బి.ఎస్ కాలనీలో ఓ ప్రభుత్వ టీచర్ ఇంట్లో చోటు చేసుకుంది. పని చేస్తున్న విద్యార్థులను విచారించగా ×వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ స్కూల్ ( జిఖఊబా ) విద్యార్థులుగా తెలిపారు. టీచర్ ఆదేశించగా ఇంటి పని చేయడానికి వచ్చినట్లు తెలిపారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం

**విశాఖపట్నం**

విశాఖ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరు లతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల,గోత్ర నామా లతో సంక ల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యా హవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కంకణధారణ,నూతన యజ్ఞో పవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాం గళ్య ధారణ,



తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపు ష్పం,మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు

## కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ


**జగిత్యాల**

సుదీర్ఘ కాలంగా పరిష్కారం కానీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 6 నుంచి సమ్మెలోకి పోతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. స్థానిక మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, కో కన్వీనర్ ముడుగం రాజలింగు లు మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసేవరకు సమ్మె అగదన్నారు. కార్మికులకు అనుసరిస్తున్న మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని పనిభారం మోపి పనిచేయలేక తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్లతో సమ్మె కొనసాగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో 6 వ తేదీన సమ్మె మొదలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పులి మల్లేష్, ఉన్నారు

# ఎల్ అండ్ టీ చేయకపోతే మేమే చేస్తాం

**హైదరాబాద్, జూలై 5 :**

ప్రతి సంవత్సరం ప్రోగ్రెస్ రిపోర్ట్ ను విడుదల చేయడం ఆనవాయితిగా పెట్టుకున్నాము అని మంత్రి కేటీఆర్ అన్నారు. నేడు తొమ్మిది సంవత్సరాల రిపోర్ట్ ను విడుదల చేశాము అని ఆయన పేర్కొన్నారు. ఇది సమగ్రమైన నివేదిక.. హైదరాబాద్, తెలంగాణలోని మున్సిపాలిటిలు బాగా పని చేస్తున్నాయి అనడానికి మాకు కేంద్రం నుంచి వచ్చిన అవార్డులే నిదర్శనం అని కేటీఆర్ అన్నారు. నూతన మున్సిపల్ చట్టాన్ని తీసుకువచ్చి ఇంత అబివృద్ధికి సీఎం కేసీఆర్ గారి కృషియే కారణమన్నారు.గత తొమ్మిది సంవత్సరాలలో 1,21,294 కోట్లు ఖర్చు చేసాము.. గత ప్రభుత్వాలు మున్సిపటీల కోసం 26 వేల 211కోట్లు ఖర్చు చేశామని మంత్రి కేటీఆర్ తెలిపారు. 91.8 శాతం స్టేట్ గవర్నమెంట్ నుంచి ఖర్చు చేస్తే, 9,934 కొట్లు మాత్రమే కేంద్రం నిధులిచ్చింది అని ఆయన వెల్లడించారు. 2004 నుంచి 2014 వరకు రూ. 4, 636 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. 44 వేల కోట్లు జీహెచ్ఎంసీ కోసం రూ. 18 వేల కోట్లు వాటర్ కోసం ఖర్చు చేశామన్నారు.



బల్దియాలో ఎన్నో కొత్త ఆలోచనలు చేసాము.. గతంతో పోలిస్తే.. ఇప్పుడు గుణాత్మకమైన మార్పు సాధించాము అని కేటీఆర్ అన్నారు.రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు మెట్రో టెండర్ దశలో ఉంది అని ఆయన పేర్కొన్నారు. హెచ్ఆర్డీసీఎల్ ద్వారా లింక్ రోడ్స్ ఏర్పాటు చేసాము.. మెయిన్ రోడ్స్ మంచిగా ఉండాలని సీఆర్ఎంపీని తీసుకుని వచ్చామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో రోడ్లు బాగైనాయి.. బాంబే కూడా మన సీఆర్ఎంపినీ ఆదర్శంగా తీసుకొని అక్కడ టేకప్ చేస్తున్నారు. రాష్ట్రంలో 20 వేల లీటర్ల మంచి నీటిని ప్రతి ఇంటికి అందించాము అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. సెప్టెంబర్ వరకు 100 శాతం మురుగును శుద్ధి చేసిన నగరంగా హైదరాబాద్ ను నిలుపుతాం. 2024 వరకు చెత్త ద్వారా 101 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నాము.. రూ. 261 కోట్లతో లిచెట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నాము.. దేశంలో ఎక్కడాలేని విధంగా ఎఫ్ఎస్ టీపీలను ఏర్పాటు చేసుకున్నాము అని మంత్రి చెప్పుకొచ్చారు.రాష్ట్రానికి 50 శాతం ఆదాయం పట్టణాల నుంచి వస్తుంది అని మంత్రి కేటీఆర్ అన్నారు. అభివృద్ధి కోసం పెట్టే ఖర్చు అప్పు కాదు, అది ఆ నగర భవిష్యత్తు పెట్టుబడి.. ప్రతీ చోట మార్పు స్పష్టంగా కనబడుతుంది.. మన నగరాన్ని మనమే శుభ్రంగా ఉంచుకోవాలి.. 2014లో నగరం ఎలా ఉంది ఇప్పుడు ఎలావుందీ అనేది చూడండి.. రెండు స్కై వేల కోసం రక్షణ శాఖ భూములను ఇవ్వమని ఇప్పటి వరకు ఐదుగురు రక్షణ మంత్రులను అడిగాము.. 150 ఎకరాల భూమి అవసరం.. పాతబస్తీ మెట్రోను ఎల్ అండ్ టినీ పూర్తి చేయకపోయినా.. మేమే దాన్ని నిర్మిస్తాం.. మెట్రో కోచ్ లను పెంచాలని ఎల్ అండ్ టిని కోరాము.. మెట్రో, ఆర్టీసీ, ఆటోలు, ఉబర్ అన్నింటినీ అనుసంధానం చేస్తూ కార్డు తేవాల్సిన అవసరం ఉంది అని మంత్రి కేటీఆర్ అన్నారు.

# నవ్య కేసులో ఆధారాలు నిల్

**హైదరాబాద్, జూలై 5 :**

నవ్య - రాజయ్య వివాదంలో పోలీసులు ట్విస్ట్ ఇచ్చారు. నవ్య ఆధారాలు సమర్పించలేదని జాతీయ మహిళా కమిషన్‌కు స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే రాజయ్య, సర్పంచ్ నవ్య మధ్య ఏర్పడిన వివాదంలో పోలీసులు నిజానిజాలేమిటో తేల్చారు. నవ్య ఆరోపణల్లో వాస్తవాలు లేవని పోలీసులు జాతీయ మహిళా కమిషన్‌కు నివేదిక సమర్పించారు. రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చినా పోలీసులకు సర్పంచ్ నవ్య ఆధారాలూ సమర్పించలేదన్నారు. నిర్ణీత సమయానికి ఆధారాలు సమర్పించని నేపథ్యంలో కేసు క్లోజ్ చేయవచ్చని పోలీసులకు నవ్య తెలిపారని కూడా వివరించారు. దీంతో ఆ కేసును పోలీసులు క్లోజ్ చేస్తున్నట్లయింది. ౦ండు వారాల కిందట ఎమ్మెల్యే రాజయ్యతో పాటు, భర్త ప్రవీణ్‌పై కూడా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. రాజయ్య పాల్పడ్డ వేధింపులకు సంబంధించి ఆడియో రికార్డులు ఇవ్వాలంటూ అనుచరులతో ఎమ్మెల్యే తనపై తీవ్ర ఒత్తిడి చేయిస్తున్నారని నవ్య ఆరోపించారు. గ్రామాభివృద్ధి కోసం ఇస్తానన్న రూ.20 లక్షలు, ఇవ్వకపోగా అప్పుగా తీసుకున్నట్లుగా పత్రంపై సంతకం పెట్టాలని తనపై తీవ్ర బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. ఎమ్మెల్యే వర్గం ఒత్తిడికి తన భర్త తలొగ్గారని, సంతకం పెట్టాలంటూ తనపై ఆయనా ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ఇస్తానన్న డబ్బులు అప్పుగా ఇస్తున్నట్లుగా చెబుతూ పత్రంపై సంతకం పెట్టాలని ఒత్తిడి చేయడం సబబేనా? అని నవ్య ప్రశ్నిస్తున్నారు. తాను డబ్బుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, తనకు డబ్బులు తీసుకోవాలన్న ఆలోచనే లేదన్నారు. తనపై ఒత్తిడి తెస్తున్న ఎమ్మెల్యే రాజయ్య, ఆయన పీఏ, మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఓ మహిళతో పాటు వారి ప్రలోభాలకు లోనై తన మీద ఒత్తిడి తెస్తున్న భర్తను కూడా వదిలి పెట్టనని స్పష్టం చేశారు. దీనిపై ఇప్పటికే తాను పోలీసులకు ఫిర్యాదు చేశానని కేసు పెట్టి చర్యలు తీసుకోకపోతే చట్ట పరంగా పోరాడుతానని నవ్య ప్రకటించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు ఆధారాలు సమర్పించాలని కోరారు. రెండు పర్యాయాలు నోటీసులు ఇచ్చినా పోలీసులకు ఎలాంటి ఆధారాలూ నవ్య సమర్పించలేదు. నిర్ణీత సమయానికి ఆధారాలు సమర్పించని నేపథ్యంలో కేసు క్లోజ్ చేయవచ్చని పోలీసులకు నవ్య తెలిపారు. దీంతో నవ్య - రాజయ్య పంచాయతీకి తెర పడినట్లయింది. ఎమ్మెల్యే రాజయ్య తనను లైంగికంగా వేధిస్తున్నారంటూ హన్మకొండ జిల్లా జానకీపురం సర్పంచ్ నవ్య మొదట సంచలన ఆరోపణలు చేశారు. తర్వాత హైకమాండ్ జోక్యంతో అంతా సర్దుబాటు చేసుకున్నారు. కానీ తర్వాత కథ అడ్డం తిరిగింది. ఆధారాలు సమర్పించకపోవడంతో ఎపిసోడ్‌కు తెరపడినట్లేనని భావిస్తున్నారు.

# గజ్వేల్ ఘటనలో 11 మంది అరెస్ట్

**మెదక్, జూలై 5 :**

గజ్వెల్ పట్టణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో సిద్దిపేట సీపి శ్వేతా స్పందించారు. మీడియా సమావేశం సీపీ శ్వేతా మాట్లాడుతూ.. గజ్వెల్‌లో నిన్న,మొన్న జరిగిన ఇష్యూలో ఇప్పటికి 11 మందిని అరెస్ట్ చేసామన్నారు. వారిని 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లుగా తెలిపారు. నిన్న ఎలాంటి అనుమతి లేకుండా గజ్వెల్ పట్టణంలోకి వచ్చి ర్యాలీగా వెళ్లిన చీకోటి ప్రవీణ్ పై కేసు నమోదు చేశామన్నారు. సోసియల్ మీడియాలో వచ్చిన అసత్యపు వార్తలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. సోషయల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గజ్వేల్‌లో ప్రశాంత వాతావరణం నెలకొందని.. ఇక ముందు కూడా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునేకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలన్నారు. మంగళ వారం ఓ వ్యక్తి మద్యం మత్తులో శివాజీ విగ్రహం ముందు మూత్ర విసర్జన చేసిన విషయం సోషల్ మీడియాలో పెద్ద రచ్చ జరిగింది. ఈ ఘటనతో గజ్వేల్ ఒక్కసారిగా ఆందోళనలు మొదల య్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు శివాజీ విగ్రహం కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఆ వ్యక్తిని పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం స్టేషన్ నుంచి శివాజీ విగ్రహం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. తిరిగి వస్తుండగా ర్యాలీలో పాల్గొన్న ఇద్దరిపై గుర్తు తెలియనివారు దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో సందీప్‌కు తీవ్ర గాయాలయ్యాయి

### చీకోటి ప్రవీణ్ పై కేసు

క్యాసినో వ్యవహారంలో చీకోటి ప్రవీణ్ సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.. ఇప్పుడు మరోసారి తెరపైకి చీకోటి ప్రవీణ్ రావడంతో హాట్ టాపిగ్ గా మారింది. చీకోటి ప్రవీణ్ పై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా నిన్న గజ్వేల్ పట్టణానికి వచ్చి ర్యాలీగా వెళ్లిన చీకోటి ప్రవీణ్ పై కేసు నమోదు చేశారు గజ్వేల్ పోలీసులు.గజ్వేల్ పట్టణంలో గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలపై సిద్దిపేట సీపీ శ్వేత స్పందించారు. గజ్వేల్‌లో నిన్న, మొన్న జరిగిన ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 11 మందిని అరెస్టు చేసినట్లు సీపీ శ్వేత మీడియా సమావేశంలో తెలిపారు. వారికి 14 రోజుల రిమాండ్ విధించారు. ఎలాంటి అనుమతి లేకుండా నిన్న గజ్వేల్ పట్టణానికి వచ్చి ర్యాలీగా వెళ్లిన చీకోటి ప్రవీణ్ పై కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గజ్వేల్‌లో ప్రశాంత వాతావరణం ఉందని.. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు సహకరించాలన్నారు. నిన్న (మంగళవారం) శివాజీ విగ్రహం ముందు మద్యం మత్తులో ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేయడంతో సోషల్ మీడియాలో దుమారం రేగింది. ఈ ఘటనతో గజ్వేల్‌లో ఆందోళన మొదలైంది. విషయం తెలుసుకున్న స్థానికులు శివాజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆ వ్యక్తిని పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం స్టేషన్ నుంచి శివాజీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తిరిగి వస్తుండగా ర్యాలీలో పాల్గొన్న ఇద్దరిపై గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. ఈ ఘటనలో సందీప్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.

# లడ్డు ప్రసాద విక్రయకేంద్రాలు, అన్నప్రసాద వితరణ ఆకస్మిక తనిఖీ

**శ్రీశైలం**

బుధవారం రోజు శ్రీశైలం దేవస్థానం ఈవో లవన్న లడ్డు ప్రసాద విక్రయకేంద్రాలు మరియు అన్నప్రసాద వితరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాలలో స్టాకు నమోదు, లడ్డు ప్రసాదాల టికెట్ల జారి విధానము మొదలైన అంశాలను పరిశీలించారు. అదేవిధంగా ఆయా కౌంటర్లలోని అమ్మకాలను నగదుతో సరిపోల్చి చూశారు. అలాగే పలు కౌంటర్లలో లడ్డూ ప్రసాద బరువును కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తులు అధికసమయం క్యూలైన్లలో వేచివుం డకుండా త్వరితంగా ప్రసాదాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని విక్రయకేంద్ర పర్యవేక్షకులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తరువాత అన్నప్రసాద వితరణను పరిశీలించారు. ముందుగా అన్నప్రసాద వితరణకుగాను వండిన వంటకాలను స్వయంగా పరిశీలించారు. తరువాత అన్నదాన భవనములోని వంటశాల, అన్నదానం స్టోర్లను పరిశీలించారు. స్టోరులో స్టాకు రిజిస్టరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ



ముఖ్యంగా కూరగాయలు తాజాగా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయావంటకాలన్నీ రుచికరంగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వంటస్వాములను ఆదేశించారు. అన్నప్రసాదవితరణలో వండిన ప్రతీ వంటకం కూడా ప్రతి భక్తుడికి అదేవిధంగా పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు .అన్న ప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులు అధికసమయం వేచివుండకుండా వుండేందుకు తగు చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు. ఇందుకుగాను అన్నదాన మందిరంలోని ఆయా భోజనశాలలో తగు ముందస్తు ఏర్పాట్లు ఉండేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.అన్నప్రసాద వితరణ సమయములో సంబంధిత అధికారులు ప్రతి హాలులో కూడా అన్నప్రసాద వితరణ సజావుగా జరిగేటట్లు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతి హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బందిలో ఒకరు వుండాలన్నారు. అదేవిధంగా సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. అన్నదాన మందిరములో రుచీ శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఎప్పటికప్పుడు అన్నదాన మందిరాన్ని శుభ్రపరుస్తుండాలని సిబ్బందిని ఆదేశించారు.తరువాత అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న పలువురు భక్తులతో సంభాషిస్తూ వారి అభిప్రాయాలను తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ గురించి ప్రతిరోజు కూడా భక్తుల అభిప్రాయాలను తెలుసుకుంటూ ఉండాలని అన్నదాన విభాగ అధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్, టీఆర్ఎస్ లకే గెలుపు అవకాశం

**హైదరాబాద్, జూలై 5 :**

తెలుగు సినిమాలను ఏపీలోనూ చిత్రీకరించినా ఎలాంటి శిక్ష లేకుండా చూడాలని తెలంగాణ సీఎం కేసీఆర్ కాళ్లకు మొక్కి మరీ అడుగుతానని ఏపీ చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళీ తెలిపారు. ఏపీలో ఉచితంగా సినిమాలు తీసుకోవచ్చని చెప్పారని.. అలా అని అక్కడ షూటింగ్ చేస్తే తెలంగాణ స్థలాలిచ్చాం కదా, అక్కడికి ఎందుకు వెళ్లారని అని అడుగుతున్నారని మంగళవారం రోజు జరిగిన వెలగపూడి ప్రెస్ మీట్ లో ఆయన చెప్పారు. అలాగే తెలంగాణలోనే ఉంటే ఏపీలో స్థలాలు ఇస్తామన్నా ఎందుకు ఉండరని అంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి తెలుగు సినీ పరిశ్రమకు కటింగ్, ఫిటింగ్ అయిపోందంటూ కామెంట్లు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇష్ట పడితేనే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. అలాగే సీఎం కేసీఆర్ ను మనసారా అడిగితే కచ్చితంగా ఆయన సాయం చేస్తారని పోసాని కృష్ణ మురళీ వివరించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నారని.. భవిష్యత్తులో కేసీఆర్ కుమారుడు కేటీఆర్.. ఆ తర్వాత టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిలు సీఎంలు అవుతారని అన్నారు. ఇలా వ్యవస్థ జరిగిపోతుందని.. అయితే ఇప్పుడు తెలంగాణ భవిష్యత్తు కేసీఆర్ తో ముడిపడి ఉందన్నారు. ఆయనకు చిత్ర పరిశ్రమ బాధలు అన్నీ చెప్పి ఒప్పిస్తే ఏపీలోనూ సినిమాలు తీసుకునేలా సాయం చేస్తారని స్పష్టం చేశారు. అదే జీవో పెడితే చించి బయట పడేసి.. మీకు ఇష్టం లేకపోతే తెలంగాణ నుంచి వెళ్లిపోండని అంటారని.. అదే జరిగితే మనం ఏ చేస్తామంటూ ప్రశ్నించారు. అందుకే మెల్లిగా, బతిమాలుతూ మాట్లాడుకొని పని చేయించుకోవడం మంచిదని చెప్పారు.అలాగే రోజు రోజుకూ దేశ వ్యాప్తంగా కళాకారుల సంఖ్య తగ్గిపోతుందని.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో మరింత తక్కువయ్యారని అన్నారు. ఈ క్రమంలోనే పద్య నాటకాలకు ఊపిరి పోయాలని తాము నిర్ణయించుకున్నట్లు పోసాని కృష్ణ మురళీ వెల్లడించారు. పద్య నాటక పోటీలకు బుధవారం రోజు నోటిఫికేషన్ కూడా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పద్య, సాంఘిక నాటకాలు, నాటికలు, బాలల నాటికలు,



యువత నాటికలకు సంబంధించి ఐదు విభాగాల్లో 73 అవార్డులు ఇస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో ఏపీఎఫ్టీసీ వెబ్ సైట్ ద్వారా .. అన్ని రాష్ట్రాలకు చెందిన కళాకారులు ఈ నెలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే దరఖాస్తులను ఉప సంహరించుకోవడానికి వారం రోజులు గడువు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. నాటక సమాజాలు ఎక్కడ తమ కళారూపాలు పదర్శించాలని అనుకున్నాయో.. అక్కడికే జ్యూరీ వెళ్లి చూస్తుందని తెలిపారు. అయితే ప్రాథమిక పరిశీలనలో ఎంపిక అయిన సమాజాలు వారం రోజుల పాటు నాటికలను ప్రదర్శిస్తారని స్పష్టం చేశారు. విజేతలకు ఏడో రోజు అవార్డులను అందజేస్తామని ఏపీఎఫ్టీవీడీసీ ఎండీ టి. విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఆధునిక టెక్నాలజితో తిరుమలలో పటిష్టమైన భద్రత

**ఆక్టోపస్ పోలీసు దళం మాక్ డ్రిల్**

**తిరుపతి**

ఆధునిక టెక్నాలజితో తిరుమలలో పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నట్లు, ఎలాంటి భద్రతాపరమైన సమస్యనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆక్టోపస్ అదనపు ఎస్పీ నగేష్ బాబు తెలిపారు. బుధవారం పిఎసి- 4లోని సమావేశ మందిరంలో తిరుమల అదనపు ఎస్పీ ముని రామయ్యతో కలిసి ఆయన ఆక్టోపస్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, వైద్య, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలలో తరచుగా ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా భద్రత లోపాలను అధిగమించవచ్చన్నారు. సంఘ విద్రోహులు తిరుమలలోని ఏదైనా ప్రదేశంపై దాడి చేసినప్పుడు ఎలా తిప్పికొట్టి భక్తులకు రక్షణ కల్పించాలి అనేది ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ విధంగా తిరుమలలోని ఒక విశ్రాంతి గృహంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆక్టోపస్ డిఎస్పి శ్రీ నరసింహారావు సంఘ విద్రోహ శక్తులను ఎదుర్కొనేటప్పుడు ఏ విభాగం ఏ కార్యక్రమాలు నిర్వహించాలని విషయమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బుధవారం రాత్రి 8 నుండి 11 గంటల వరకు తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహం వద్ద ఆక్టోపస్ పోలీసు దళం, నిఘా మరియు భద్రత విభాగం, పోలీసు, సంబంధిత శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుమల డిఎస్పి భాస్కర్ రెడ్డి, టీటీడీ విజీఓ గిరిధర్, ఫైర్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏవీఎస్ఓలు సతీష్, గిరిధర్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు

# రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తే చూస్తూ ఊరుకోం...ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**పత్తికొండ**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో అభివృద్ధి చేయకుండా ప్రజలకు కన్నీళ్లు తెప్పించారు కాబట్టే వారు నన్ను ఆదరించి అఖండ విజయాన్ని అందించారంటూ పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు.పత్తికొండ పట్టణంలో వైఎస్ ఆర్సిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ ఎవరు డమ్మి అనేది 2019 ఎన్నికలలో ప్రజలు నిర్ణయించారని రేపు రాబోయే 2024 జరగబోయే ఎన్నికలలో ఎవరు డమ్మి అనేది పత్తికొండ నియోజకవర్గం ప్రజలు నిర్ణహిస్తారని,భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి వస్తున్న మీరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఓట్లు పడతాయని అనుకోవడం మీ అవివేకానికి నిదర్శనమని ఘాటుగా విమర్శిం చారు. పత్తికొండ మండలం హోసూర్లో ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడిన కేఈ శ్యాంబాబు, ప్రభాకర్ లు అభివృద్ధి పైన బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. 68 చెరువులకు నీళ్లు అందించే కార్యక్రమంలో ఏ ప్రభుత్వం ఎంత శాతం పనులు చేసింది అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. తండ్రి ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉంటే చిల్లర పనులు చేస్తూ, హత్య రాజకీయాలను ప్రోత్సహించిన మీకు వైసీపీ వారిని విమర్శించే అర్హత లేదని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రజలకు సేవ చేసే కార్యక్రమాల్లో ముందున్నామని, రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి శ్రీరంగడు, ఎంపీపీ నారాయణ దాసు , పల్లె ప్రతాప్ రెడ్డి ,మండల కన్వీర్ కారం నాగరాజ, హోసూర్ బనగాని శ్రీనివాసులు, సచివాలయం కన్వీర్ బళ్లారి మోహన్ కృష్ణ, వైయస్సార్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 'బలగం'కు 100 అంతర్జాతీయ అవార్డులు




స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో రూపొందిన ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బలగం'. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్ హీరో హీరోయిన్లుగా నటించారు. ప్రేక్షకుల హృదయాలతో పాటు విమర్శకులు ప్రశంసలు అందుకున్న 'బలగం' సినిమా థియేటర్స్‌లో కలెక్షన్స్ పరంగా సెన్సేషన్ క్రియేట్ చేయటమే కాకుండా ఓటీటీలోనూ రికార్డ్స్ క్రియేట్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అంతర్జాతీయంగా ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది.

తాజాగా 'బలగం' సినిమా ఓ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. ఒకటి రెండు కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాల్లోని ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శింపబడి 100కి పైగా అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను హృద్యంగా తెరకెక్కించిన తీరు అంతర్జాతీయంగా ప్రేక్షకుల మెప్పును పొందేలా చేసింది. ఇందులో నటీనటులు అద్భుతంగా నటించారు. దానికి తోడు చక్కటి సాంకేతికత తోడు కావటంతో సినిమా అందరి హృదయాలను కదిలించింది. అంతర్జాతీయంగా ఎన్నో విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుందీ చిత్రం. ఇప్పుడు 'బలగం' సినిమా అంతర్జాతీయంగా 100 అవార్డులను సొంతం చేసుకోవటంపై మేకర్స్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. "ఇదొక అద్భుతమైన మరుపురాని ప్రయాణం. ఇది వరకు మన సినిమాలు 100 రోజులు.. 100 సెంటర్స్.. 100 కోట్లు కలెక్ట్ చేయటం వంటి రికార్డులను సాధించాయి. ఇప్పుడు 100 అంతర్జాతీయ అవార్డులను సాదించటంతో బలగం సినిమా ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది" అన్నారు. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్ రామ్ హీరో హీరోయిన్లుగా నటించిన ? చిత్రంలో ఇంకా వేణు, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచ్చ రవి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. హర్షిత్, హన్షిత బలగం సినిమాను పరిమితమైన బడ్జెట్‌లో నిర్మించారు. భీమ్స్ సిసిరోలియో తన అద్భుతమైన సంగీతంతో ఈ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాకు ప్రాణం పోశారు.


నా వద్ద ఇంకా కథలున్నాయి. రుద్రంగి సినిమా తరువాత వాటి గురించి చెబుతాను. ఈ సినిమా మైత్రీ సంస్థ ద్వారా విడుదల అవుతోంది


# 'డెవిల్' గ్లింప్స్.. చీకటి రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌ను పరిచయం చేసిన మేకర్స్



నందమూరి కళ్యాణ్ రామ్.. కెరీర్ ప్రారంభం నుంచి యూనిక్ స్క్రిప్ట్స్‌ను ఎంపిక చేసుకుంటూ తనదైన గుర్తింపును సంపాదించుకున్న వెర్సటైల్ స్టార్. ఆయన కథానాయకుడిగా నటించిన మరో వైవిధ్యమైన చిత్రం 'డెవిల్'. 'బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ట్యాగ్ లైన్. మూవీ టైటిల్ వినగానే హీరోలోని ఉగ్రరూపాన్ని గుర్తుకు తెచ్చేలా ఉంది. ఇటీవల 'డెవిల్' సినిమా ఫస్ట్ లుక్ రిలీజైనప్పుడు అందరిలోనూ సినిమాపై తెలియని క్యూరియాసిటీ క్రియేట్ అయ్యింది. అందుకు కారణం నందమూరి కళ్యాణ్ రామ్ ఇప్పటి వరకు కనిపించని సరికొత్త లుక్‌లో కనిపించటమే. తాజాగా చిత్ర నిర్మాతలు నందమూరి కళ్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా 'డెవిల్' సినిమా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. గ్లింప్స్‌ను గమనిస్తే చాలా గ్రిప్పింగ్, థ్రిల్లింగ్‌గా ఆకట్టుకుంటోంది.

'డెవిల్' అనే క్రూరమైన, తెలివైన సీక్రెట్ ఏజెంట్‌ను ఈ గ్లింప్స్ ద్వారా ఆడియెన్స్‌కు పరిచయం చేశారు. "స్వాతంత్ర్యానికి పూర్వం 'డెవిల్' అనే బ్రిటీష్ ఏజెంట్ ఉండేవాడు." అని గ్లింప్స్‌లో రాగానే కళ్యాణ్ రామ్ కనిపిస్తూ మంచి ఏజెంట్ ఎలా ఉండాలనే డైలాగ్‌ను వినిపించారు. సీక్రెట్ ఏజెంట్ పాత్రలో నందమూరి కళ్యాణ్ రామ్ ఒదిగి పోయారు. అందుకనే గ్లింప్స్ చూడగానే మనకు నటుడి కంటే పాత్ర కనెక్టింగ్ అవుతుంది. నిర్మాణ విలువలు హై స్టాండర్డ్స్‌లో కనిపిస్తున్నాయి. ఇక విజువల్స్, బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాను నెక్ట్స్ రేంజ్‌లో ఉంటుందనే విషయాన్ని ఎలివేట్ చేస్తున్నాయి. అలాగే ఈ గ్లింప్స్‌లో బ్యూటీఫుల్ హీరోయిన్ సంయుక్తా మీనన్ కూడా కనిపించింది. డెవిల్ చేసే యాక్షన్, రొమాన్స్, రహస్యాన్ని ఛేదించటానికి తను వెళ్లే మార్గం మన అంచనాలను పెంచుతాయి. అభిషేక్ పిక్చర్స్ దర్శకత్వ పర్యవేక్షణలో దేవాన్ష్ నామాసమర్పకుడిగా.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై నవీన్ మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈ చిత్రానికి మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేశారు. ఈ స్పై థ్రిల్లర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే తెలియ చేస్తామని చిత్ర యూనిట్ తెలియేసింది .నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, సంయుక్తా మీనన్ తదితరులు






Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950